నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
ప్రకాశం | బాపట్ల
శనివారం 4 జనవరి 2025 పేజీలు 8

నేరాల నియంత్రణకు డ్రోన్లతో నిఘా

డ్రోన్ కెమెరాను అందించిన కాసు వెంకటేశ్వరరెడ్డి

8 లో...

22ఏ భూములపై త్వరలో నిషేధం ఎత్తివేత

సూర్యప్రతినిధి, ఒంగోలు

పేదలకు మేలు చేసేలా 22 ఏ భూములపై ఉన్న నిషేధాన్ని ఎత్తివేస్తామని రాష్ట్ర రెవెన్యూ, రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ శాఖా మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. ఏ జిల్లాలో ఎన్నెన్ని భూములు 22ఏ కింద ఉన్నాయని, అవి ఏ కేటగిరీల కింద ఉన్నాయో మూడు రోజుల్లో నివేదిక అందించాలని జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. గత ప్రభుత్వంలో భూ యజమానులను ఇబ్బంది పెట్టి వారి భూములు లాక్కునేందుకు అక్రమంగా ఆ భూములను 22 ఏ కింద పెట్టారని, వాటన్నింటినీ నిషేధ జాబితా నుంచి తొలగించాలని ప్రజా ప్రతినిధుల నుండి పెద్ద ఎత్తున వినతులు వస్తున్నట్లు చెప్పారు. శుక్రవారం జోన్ 2, జోన్ 3కి సంబంధించిన 11 జిల్లాల కలెక్టర్లు,

జాయింట్ కలెక్టర్లు, ఆ జిల్లాలకు చెందిన ఎంపీలు, ఎమ్మెల్యేలతో కలిసి రెవెన్యూ అంశాలపై మంత్రి అనగాని సత్యప్రసాద్ సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో రాష్ట్ర రెవెన్యూ స్పెషల్ చీఫ్ సెక్రటరీ ఆర్‌పి సిసోదియా, సిసిఎల్ఎ జయలక్ష్మి, అడిషనల్ సిసిఎల్ఎ ప్రభాకర్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సమీక్ష అనంతరం మంత్రి అనగాని సత్యప్రసాద్ మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో 22ఏ అనేది ప్రధాన సమస్యగా మారిందని, గత ప్రభుత్వం 22ఏను దుర్వినియోగం చేసిందన్నారు. అక్రమంగా కొందరి భూములను 22ఏలో చేర్చారని, వీటన్నింటికీ పరిష్కారంగా 22ఏలో ఉన్న భూములపై నిషేధాన్ని త్వరలోనే తొలగిస్తామని చెప్పారు. గత ప్రభుత్వంలో 22 ఏ భూములను నిబంధనలకు విరుద్ధంగా నాలుగున్నర లక్షల ఎకరాలను నిషేధం నుంచి తప్పించారని, వాటిల్లో ఏడు వేల ఎకరాలను అక్రమంగా రిజిస్టర్ చేశారని, ఈ రిజిస్ట్రేషన్లింటీనీ రద్దు చేస్తామని చెప్పారు. వీటిల్లో అవకతవకలకు పాల్పడిన అధికారులపై చర్యలు కూడా తీసుకుంటామన్నారు. కొందరు ఎమ్మార్వోలు అవినీతికి పాల్పడి దొంగ పాస్ పుస్తకాలు పుట్టించి బ్యాంక్ లోన్ కుంభకోణానికి కారణమయ్యారని, వారిపై కఠిన మైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ఈనెల 20 తేదీ వరకు రెవెన్యూ సదస్సులు జరుగుతాయని చెప్పారు. అప్పటి నుండి 45 రోజుల లోపు ఈ సదస్సుల్లో వచ్చిన గ్రీవెన్స్‌ను పరిష్కరిస్తామని చెప్పారు. ఈనెల 20 నుంచి రీ సర్వేను

మిగతా 3లో

ఈనెల 20 నుంచి పకడ్బందీగా రీసర్వే ప్రారంభం

దొంగ పాసు పుస్తకాల స్కాంలో నిందితులపై చర్యలు

సంక్రాంతి తర్వాత కొత్త పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ

ప్రాంతీయ రెవెన్యూ సదస్సులో మంత్రి అనగాని సత్యప్రసాద్

అలవలపాడు, గోపాపురం రైతులకు పట్టాలివ్వాలి

మున్సిపాలిటీ పరిధిలో నిర్మించిన ఇళ్లను క్రమబద్ధీకరించాలి
సీసీఎల్ఏ అధికారులకు వివరించిన మంత్రి గొట్టిపాటి రవికుమార్

అద్దంకి, మేజర్‌న్యూస్: రెవెన్యూ శాఖ ప్రాంతీయ రెవెన్యూ సదస్సులో మంత్రి గొట్టిపాటి రవికుమార్ పాల్గొన్నారు. తన సొంత అద్దంకి నియోజకవర్గంలో నెలకొన్న కీలక భూ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. ఇనాం, ఎస్టేట్ భూములకు సంబంధించి సాగు చేసుకుంటున్న రైతులకు పట్టాలివ్వాలని అధికారులను కోరారు. జే.పంగలూరు అలవలపాడు గ్రామానికి చెందిన సుమారు 25 మంది రైతులు తమ పట్టాల కోసం నేటికీ అధికారుల చుట్టూ తిరుగుతున్నారని, తక్షణమే వారి సమస్యను పరిశీలించి పరిష్కరించాలని ఆదేశించారు. దీనిపై స్పందించిన జాయింట్ కలెక్టర్ 25 మంది రైతులకు లింక్ డాక్యుమెంట్లు లేని కారణంగా పట్టా ఇవ్వలేకపోతున్నామని బదులిచ్చారు. త్వరలోనే ఈ సమస్యపై హియరింగ్ నిర్వహించి పట్టాలు మంజూరు చేస్తామన్నారు. రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్ స్పందిస్తూ వీలైనంత త్వరగా లబ్ధిదారులకు పట్టాలు అందించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. సంతమాగులూరు మండలం, గోపాపురం గ్రామంలో సుమారు 1071 ఎకరాలకు సంబంధించి సర్వే పూర్తయ్యిందని, రైతులకు పట్టాలు ఇవ్వడం పెండింగ్ ఉందని, దీనిపై అధికారులు దృష్టిసారించాలని కోరారు. దీనిపై స్పందించిన అధికారులు లింక్ డాక్యుమెంట్లు లేని కారణంగా ఇంకా సెటిల్మెంట్ కాలేదని చెప్పారు. అలాగే లక్కవరంలోని ఎస్టేట్ భూముల సమస్యలపై కూడా అధికారులు దృష్టి పెట్టాలని కోరారు. వీటితో పాటు అద్దంకి మున్సిపాలిటీలో ఏళ్ల తరబడి ఇళ్లు కట్టుకుని నివసిస్తున్న వారి స్థలాలను క్రమబద్ధీకరించాలని మంత్రి పేర్కొన్నారు.

సిట్ వేసినా న్యాయం జరగలేదు

జగనన్న కాలనీలో 80 శాతం అనర్హులకే పట్టాలు

ఒంగోలు భూ స్కాంపై నిగ్గుతేల్చాలన్నా ఎమ్మెల్యే దామచర్ల

పెదెత్తున భూ కుంభకోణం జరిగింది: విద్యుత్తు మంత్రి గొట్టిపాటి

కలెక్టర్‌ను నివేదిక కోరిన రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్

సూర్యప్రతినిధి, ఒంగోలు

సిట్ వేశారు వదిలేశారు.. పది మందిని అరెస్టుగా చూపించారు.. ఏ ఒక్క బాధితుడికి న్యాయం జరగలేదు.. రికార్డులు ట్యాంపరింగ్ చేశారు.. జగనన్న కాలనీ పేరిట 80 శాతం మంది అనర్హులకు పట్టాలు కట్టబెట్టారు.. కోట్ల రూపాయలు విలువైన ప్రభుత్వ, మున్సిపల్ స్థలాలను అమ్మేశారు.. దీనిపై లోతైన విచారణ చేయాలని ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ కోరారు. వైకాపా పాలనలో ఒంగోలు నగరంలో

మిగతా 3లో

విజయవాడ క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన టిడిపి రాష్ట్ర పాధ్యక్షులు, ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్



8 లో...

పట్టాలిచ్చిన భూములకు పాస్ పుస్తకాలివ్వాలి

భట్టిప్రోలు మండల వ్యవసాయ అధికారిగా లక్ష్మీ ప్రసన్న

భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: భట్టిప్రోలు మండల నూతన వ్యవసాయ అధికారిణి గా కారంకి లక్ష్మీ ప్రసన్న బాధ్యతలు చేపట్టారు. లక్ష్మీ ప్రసన్న అమృతలూరు మండల ఏవో గా పని చేస్తూ ఇక్కడకు బదిలీ అయ్యారు. 2022 జూన్ 20వ తేదీ నుండి ఇప్పటివరకు ఏవో గా పని చేసిన జి మీరయ్య గోదావరి జిల్లా ఏలూరుకు పదోన్నతి పై ఏవో విజిలెన్స్ గా బదిలీ అయ్యారు.మీరయ్య ఏలూరు బదిలీ కావడంతో భట్టిప్రోలు కు లక్ష్మీప్రసన్న రావడం జరిగింది.లక్ష్మీ ప్రసన్నను ఏఈవోలు ఎస్ రజిని,ఏ మైత్రేయ,రత్నరాజు లతో పాటు రైతు సేవా కేంద్రం సిబ్బంది,తదితర సిబ్బంది ఆమెకు స్వాగతం పలికి అభినందనలు తెలియజేశారు.

వైసీపీకి సర్పంచ్ దంపతులు రాజీనామా!

చుండూరు(భట్టిప్రోలు) మేజర్ న్యూస్: చుండూరు మండలం ఆలపాడు గ్రామ సర్పంచ్ గద్దె విజయలక్ష్మి, బోడియ్య దంపతులు వైసీపీకి రాజీనామా చేశారు.సాధారణ ఎన్నికలకు ముందు జనసేన పార్టీ నుంచి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరిన సర్పంచ్ విజయలక్ష్మి దంపతులు శుక్రవారం తమ రాజీనామాలు వైసిపి పార్టీ పెద్దలకు పంపారు.కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నేతృత్వంలో రాష్ట్ర పురోభివృద్ధి జరగడంతో పాటు రాజధాని అమరావతి నిర్మాణం శరవేగంగా నడుస్తూ,మహాత్మా గాంధీ కలలుగన్న విధంగా గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చేస్తున్నటువంటి కృషికి ఆకర్షితులమై,తిరిగి జనసేన పార్టీలో చేరబోతున్నట్లు వారు పేర్కొన్నారు.

కిశోర బాలికల విద్య ప్రమాణాలు పెరిగేలా కృషి చేయాలి

వేమూరు(భట్టిప్రోలు)మేజర్‌న్యూస్: కిషోర్ బాలికల విద్య ఎదుగుదలకు పలు శాఖల అధికారులు సమిష్టిగా కృషి చేయాలని అమృతలూరు ప్రాజెక్ట్ ఐసిడిఎస్ అధికా రిణి విజయలక్ష్మి తెలియజేశారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయం మీటింగ్ హాల్లో కిశోర బాలిక వికాసం మహిళ సంరక్షణ పై కార్యదర్శులు,అంగన్వాడీ కార్యకర్తలు,వెల్ఫేర్ అసిస్టెంట్లు, ఏఎన్ఎంల కు అవగా హన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా సిడి పిఓ విజయ లక్ష్మి మాట్లాడుతూ బాలిక వికాస దశలలో ఎంతో సున్నితమైందని ఈ దశలో ఎక్కువగా రక్తహీనత సమస్యలు ఎదుర్కొంటున్నరని ఆ సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలతో పాటు అందించాల్సిన పౌష్టికాహారం పై అవ గాహన కలిగి ఉండాలన్నారు, 11 నుంచి 15 సంవత్సరాల లోపు బాలికలు కిశోర వికాసం పరిధిలోకి వస్తారన్నారు. కార్యక్రమంలో ఈవో పి ఆర్ డి శేఖర్,అంగనవాడి సూపర్వైజర్లు, ఏఎన్ఎంలు, అంగనవాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

సావిత్రిబాయి పూలే జయంతి సభ

బాపట్ల టౌన్, మేజర్ న్యూస్: మహిళా విద్య కోసం మరియు పీడిత ప్రజల అభ్యున్నతి కోసం జీవితాంతం ధీరోదాత్తంగా పోరాడిన వీర వనిత సావిత్రిబాయి పూలే అని ప్రజాకవి డాక్టర్ ఎస్ శ్రీనివాస్ కొనియాడారు. సాహితీ భారతి ఆధ్వర్యంలో బాపట్ల జమేదారు పేటలోని సాహితీ భారతి కార్యాలయంలో జరిగిన సావిత్రిబాయి పూలే 194 వ జయంతి సభకు డాక్టర్ శ్రీనివాస్ అధ్యక్షత వహించారు. ఉస్మాన్ మరియు వారి సోదరి ఫాతిమా షేక్ ల సహకారం తొలి మహిళా పాఠశాలను ఏర్పాటు చేశారన్నారు. ఈ సభలో ఎం జాకబ్ కస్తూరి శ్రీనివాసరావు బొడ్డుపల్లి శ్రీరామచంద్రమూర్తి పువ్వాడ వెంకటేశ్వర్లు తదితరులు సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.

మహిళల ఆర్థిక అభివృద్ధికి బాటలు వేయాలి: కలెక్టర్

బాపట్ల, మేజర్‌న్యూస్: మహిళల జీవనోపాధి పెరుగుదలకు అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. వివిధ శాఖల అధికారులతో శుక్రవారం స్థానిక కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. జీవనోపాధి పథకం అనుసంధానంతో మహిళల ఆర్థిక అభివృద్ధికి బాటలు వేయాలని కలెక్టర్ చెప్పారు. లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ సమర్థంగా చేపట్టాలన్నారు. వారి జీవనోపాధి వృద్ధికి అధికారులు సహకరించాలన్నారు. పాడి గేదెల పథకం కింద పొదుపు సంఘాల మహిళలకు పాడి గేదెలు పంపిణీ చేయాలన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాల మేరకు మండలాల వారీగా లబ్ధిదారుల ఎంపిక వేగంగా పూర్తి చేయాలన్నారు. అనంతరం గేదెల కొనుగోలు ప్రక్రియ పక్కాగా చేపట్టాలన్నారు. యువతీ యువకుల ఉద్యోగ నియామకాల కొరకు అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. బాపట్ల జిల్లాలో పర్యాటక రంగం అభివృద్ధిపై ప్రణాళికలు రూపొందించి నివేదిక పంపాలని డిపిఓ ను ఆదేశించారు. ఆక్వా పార్క్ ప్రతిపాదనలపై సమగ్ర నివేదిక పంపాలని సూచించారు. పి జి ఆర్ ఎస్ లో నమోదయ్యే రెవిన్యూ అంశాల పరిష్కారంపై అధికారులు దృష్టి సారించాలన్నారు.ఈ సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి జి గంగాధర్ గౌడ్, డి ఆర్ డి ఏ పి డి పద్మ, డిపిఓ ప్రభాకర్, మత్స్యశాఖ ఇన్చార్జ్ ఏడి, తదితరులు పాల్గొన్నారు.

డ్రై డే ఫ్రైడే ద్వారా ప్రజలకు అవగాహన

బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉత్తర్వుల ప్రకారం బాపట్ల పురపాలక సంఘ పరిధిలోని వార్డులలో శుక్రవారం మునిసిపల్ కమిషనర్ జి.రఘునాథ రెడ్డి ఆదేశాల మేరకు డ్రై డే ఫ్రైడే కార్యక్రమం నిర్వహించారు. పట్టణంలో గృహాల వద్ద పనికిరాని కూలర్ల నందు, తొట్టెల నందు, కొబ్బరి బొండాల నందు నిలిచిన నీటిని సిబ్బంది ద్వారా తొలగించి ద్రావణాన్ని పిచికారి చేశారు. అనంతరం కమిషనర్ ప్రజలతో నేరుగా మాట్లాడుతూ ఇంటి పరిసరాలలో వ్యాధులు ప్రబలకుండా తీసుకోవలసిన జాగ్రత్తల గురించి అవగాహన కల్పించారు. ఇంటి పరిసరాలలో నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలన్నారు.ఇంటి పైన గల వాటర్ ట్యాంకుల పై దోమలు జొరబడకుండా మూతలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. ప్రతి శుక్రవారం డ్రై డే ఫ్రైడే గా పాటించి డెంగ్యూ లాంటి వ్యాధుల భారి నుండి రక్షణ పొందగలమన్నారు. వార్డుల నందు ప్రతిరోజు ఫాగింగ్ నిర్వహించి దోమల నివారణకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్ .సి.హెచ్ కరుణ, పురపాలక సంఘ సిబ్బంది సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

పొన్నూరు పోలీసులు తీరు మార్చుకోవాలి

రేపల్లే, మేజర్‌న్యూస్: పొన్నూరు పట్టణానికి చెంది నటువంటి న్యాయవాది బేతాళ ప్రకాశరావుపై పొన్నూరు పోలీస్ స్టేషన్లో నమోదు చేసిన అక్రమ కేసును వెంటనే ఎత్తివేయాలని రేపల్లె బార్ అసోసియేషన్ న్యాయవాదులు డిమాండ్ చేశారు ఈ మేరకు శుక్రవారం బాపట్ల జిల్లా రేపల్లె తాలూకా సెంటర్లోని అంబేడ్కర్ విగ్రహం వద్ద న్యాయవాదులు కోర్టు విధులను బహిష్కరించి మానవహారంగా ఏర్పడి నిరసన కార్యక్రమం చేపట్టారు. అనంతరం న్యాయవాదులు మాట్లాడుతూ బేతాళ ప్రకాష్ రావు పై పొన్నూరు పోలీసులు చేసిన భౌతిక దాడిని నిరసిస్తూ గుంటూరు జిల్లా బార్ ఫెడరేషన్ పోలీసు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయగా వారు పొన్నూరు ఎస్సై పై ఎఫ్ఐఆర్ నమోదు చేశారని కానీ పోలీసు అధికారులు ప్రకాష్ రావు పై పొన్నూరు హాస్పిటల్ ప్రభుత్వ డాక్టర్ విధులకు ఆటంకం కలిగించారని కుట్రకోణంతో కౌంటర్ కేసు నమోదు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో రేపల్లె బార్ అసోసియేషన్ అధ్యక్షులు కేసన వెంకట గోపాలరావు, ఉపాధ్యక్షులు పి. భూషణం, సెక్రటరీ గిరిధర్, ఎగ్జిక్యూటివ్ మెంబర్ ఆళ్ళ సూరిబాబు, సీనియర్ న్యాయవాదులు దారం సాంబశివరావు, పుప్పాల ఐజ్, ఆరేపాక కొండలరావు, వి. కృష్ణ మోహనరావు, ఏ. మధుసూదన రావు, ఎం. వి. సుబ్బారావు, డి. హరి, ఐజాక్, నరేష్, జీవన్, కే. ప్రతాప్, తదితర న్యాయవాదులు పాల్గొన్నారు.

సావిత్రి బాయిపూలే ఆశయాలను ఆదర్శంగా తీసుకోవాలి

నిజాంపట్నం, మేజర్‌న్యూస్: భారతీయ సంఘ సంస్కర్త ఉపాధ్యాయుణి రచయిత్రి ఆమె నిమ్న వర్గాల అభ్యున్నతికి కృషిచేసిన జ్యోతిరావుపూలే భార్య సావిత్రిబాయిపూలే అని బీసీ సంక్షేమసంఘ రాష్ట్ర అధ్యక్షుడు కేశవశంకర్రావు అన్నారు. క్రాంతిజ్యోతి సావిత్రిబాయిపూలే జన్మదిన వేడుకలు మండలంలోని బొర్రావారిపాలెంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కేసన శంకర్రావు ఆధ్వర్యంలో ఆయననివాసంలో శుక్రవారం ఘనంగాజరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ తెలుగుయువత అధ్యక్షుడు కొలసానిరాము, స్థానిక సర్పంచ్ కేశన నాగ ముత్యాలమ్మ, సోమయ్య, గరువుపాలెం, పల్లపట్ల సర్పంచులు, ఎంపీటీసీ బొర్రా సురేంద్ర, లుక్కా సోమేశ్, ఉపాధ్యాయులు, బీసీ సంఘం నాయకులు, గ్రామ పెద్దలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

వైసీపీ పటిష్టతకు పనిచేయాలి: ఇన్చార్జ్ అశోక్‌బాబు

వేమూరు(భట్టిప్రోలు)మేజర్‌న్యూస్: పార్టీలో పదవులు పొందిన నాయకులు పార్టీ పటిష్టత కోసం పనిచేయాలని వేమూరు నియోజకవర్గ వైసిపి ఇన్చార్జి వరికూటి అశోక్ బాబు సూచించారు.వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బాపట్ల జిల్లా ఉపాధ్యక్షులుగా నియమితులైన కోగంటి లవ కుమార్ మరియు వైసీపీ నాయకులు,మహిళా కార్యకర్తలు శుక్రవారం వరికూటి అశోక్ బాబును మర్యాద పూర్వకంగా కలిసి పార్టీలో పదవి కేటాయించినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ సందర్భంగా అశోక్ బాబు లవ కుమార్ ను అభినందించి పార్టీ మీ పై పెట్టిన బాధ్యతను సక్రమంగా నిర్వహిస్తూ పార్టీ ప్రతిష్ట పెంచే విధంగా కృషి చేయాలని సూచించారు.పార్టీలో అందర్నీ కలుపుకొని పార్టీ అభివృద్ధికి తోడ్పడాలని అశోక్ బాబు సూచించారని లవ్ కుమార్ పేర్కొన్నారు.అదేవిధంగా పార్టీలో ఇతర ముఖ్య నాయకులను కూడా కలిసి ఆశీస్సులు పొందాలని సూచించినట్లు తెలిపారు.పార్టీ తనకు అందించిన పదవి ద్వారా పార్టీ ప్రతిష్ట పెంచి పార్టీ పూర్వవైభవానికి కృషి చేస్తానని వివరించానన్నారు.పార్టీలో తనకు సహకరిస్తున్న పార్టీ ముఖ్య నాయకులకు,కార్యకర్తలకు, మిత్రులందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు.అశోక్ బాబును కలిసిన వారిలో పార్టీ నాయకులు దున్న మేరేష్ బాబు,కూచిపూడి మోషే,గుమ్మడి దానియేలు, పడమట శ్రీనివాసరావు,పార్టీ ముఖ్య నాయకులు,మహిళ కార్యకర్తలున్నారు.

బాలికల విద్యకు కృషి చేయండి

కొల్లూరు, మేజర్‌న్యూస్: కొల్లూరు కిశోర బాలికల విద్య ఎదుగుదలకు అన్ని శాఖల అధికారుల కృషి చేయాలని ఐసీడీఎస్ అమృతలూరు ప్రాజెక్ట్ అధికారిణి జి.విజయలక్ష్మి కోరారు. కొల్లూరు ఎంపీడీవో కార్యాలయంలో శుక్రవారం జరిగిన కిశోర బాలిక వికాసంపై అవగాహన సదస్సులో ఆమె మాట్లాడా రు. మహిళ సంరక్షణ కార్యదర్శులు, అంగన్వాడీ కార్యకర్తలు, వెల్ఫేర్ అసిస్టెం ట్లు, ఏఎన్ఎం లు తదితరులు పాల్గొన్నారు.

సావిత్రిబాయి పూలే జయంతి వేడుక

రేపల్లే, మేజర్‌న్యూస్: భారతదేశంలో మహిళలకు విద్యను నిరాకరించినటువంటి సమయంలో తన భర్త ప్రోద్బలంతో విద్యను అభ్యసించి ఈ దేశంలో బాలికలు మహిళల కోసం మొట్టమొదటిగా విద్యాలయాలను స్థాపించిన మహిళ సావిత్రిబాయి పూలే అని పోస్టల్ ఉద్యోగుల ఓబీసీ నాయకులు నరేంద్ర అన్నారు.శుక్రవారం సావిత్రిబాయి పూలే జయంతిని పుష్కరించుకొని స్థానిక తపాలా కార్యాలయంలో ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమం లో రేపల్లె పోస్ట్ మాస్టర్ మోషే,ఓబీసీ పోస్టల్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ప్రెసిడెంట్ రాధాకృష్ణ, గోపి,నారాయణ,అభిలాష్, కరీముల్లా పోస్టల్ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

రోటరీ ఆధ్వర్యంలో నేత్రదానం

అద్దంకి, మేజర్‌న్యూస్: రోటరీ క్లబ్ ఆఫ్ సింగరకొండ ఆధ్వర్యంలో 2013వ నేత్రదానం అద్దంకి పట్టణంలో శుక్రవారం జరిగింది. పట్టణంలోని ఆర్టీసీ కాలనీ రోడ్డులో నివాసముంటున్న కొలిశెట్టి మల్లిఖార్జునరావు (77) వృద్ధాప్యంతో మరణించారు. మృతుని కుటుంబ సభ్యులను రోటరీ నేత్ర దాన డైరెక్టర్ చుండూరి మురళీ సుధాకరరావు సంప్రదించి నేత్రదాన ప్రాముఖ్యతను వివరించారు. కుటుంబ సభ్యుల అంగీకారంతో పెదకాకాని శంకర నేత్రాలయమునకు సమాచారం ఇవ్వగా డాక్టర్ చింతల్ బృందం వచ్చి మృతుని కార్నియాలు సేకరించి శంకర నేత్రాలయమునకు తరలించారు. దీంతో మురళీ సుధాకరరావు ప్రోత్సహించిన నేత్రదానాల సంఖ్య 213 కు చేరింది. ఈ కార్యక్రమంలో రోటరీ అధ్యక్షులు చప్పిడి వీరయ్య, సందిరెడ్డి శ్రీనివాసరావు, కాకర్ల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. నేత్రదానం చేసి ఇద్దరి జీవితాలకు వెలుగునిచ్చిన మృతుని కుటుంబ సభ్యులను రోటరీ అధ్యక్షులు వీరయ్య అభినందించారు.

డైరీ క్యాలెండర్ ఆవిష్కరణ

పొదిలి ,మేజర్‌న్యూస్: రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల అసోసియేషన్ డైరీ, క్యాలెండర్లను పొదిలి ఎస్ టి.ఓ.బి చంద్రశేఖర రావు శుక్రవారం వారి కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ డైరీ చాలా అందంగా అన్ని విధాల పెన్షనర్లకు ఉపయోగపడేలా రూపొందించారని అన్నారు.పెన్షనర్లు అందరూ తమ లైఫ్ సర్టిఫికెట్లు సమర్పించుటకు ఈ కార్యాలయంలో ఫేస్ ఆర్ డి యాప్, ఐరిష్,, బయో మెట్రిక్ సౌకర్యాలు ఉన్నాయని, పెన్షన్దారులందరూ ఈ సౌకర్యాలను వినియోగించుకోవాలని కోరారు.ఈ డైరీ ఆవిష్కరణ కార్యక్రమంలో పెన్షనర్స్ అసోసియేషన్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఏ బాదుల్ల, షేక్ మదార్ వలి, నాయకులు ఏ వీరారెడ్డి, చిట్యం శెట్టి సుబ్బారావు, కేజే మోహన్ రావు, గోవిందయ్య, డిఎల్ నరసింహం, మూసా జానీ, శ్రీధర్, బి ఆర్ కే శర్మ, ఆశ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

సిట్ వేసినా న్యాయం జరగలేదు

మొదటి పేజీ తరువాయి జరిగిన భూముల కుంభకోణంపై ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్, రెవెన్యూ ప్రిన్సిపల్ సెక్రటరీ ఆర్‌పి సిసోడియా ఆధ్వర్యంలో జరిగిన రీజనల్ రెవెన్యూ అధికారుల కాన్ఫరెన్స్‌లో ప్రస్తావించారు. ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ మాట్లాడుతూ ఒంగోలులో వైకాపా పాలనలో జరిగిన నకిలీ పట్టాలపై లోతైన విచారణ జరిపించాలన్నారు. గత ప్రభుత్వ హయాంలో పట్టణంలోని అనేక ఖాళీ స్థలాలకు సంబంధించిన నకిలీ పత్రాలు సృష్టించి వాటిని మరొకరికి విక్రయించడం జరిగిందన్నారు. అన్ని రికార్డులను ట్యాంపరింగ్ చేశారని అందులో సుజాత నగర్‌తో పాటు అనేక చోట్ల ఈ అక్రమాలు జరిగాయన్నారు. వారే పత్రాలు సృష్టిస్తారు, స్టాంపులు, సంతకాలు ఫోర్జరీ చేసి కోటి స్థలాన్ని 60 లక్షలకు అమ్మేసిన సంఘటనలు ఉన్నాయన్నారు. ఈ ముఠా వలలో అనేకమంది బాధితులు ఉన్నారని అందులో రిటైర్డ్ ఐఏఎస్‌లు, ఐపిఎస్‌లు ఉన్నారని తెలిపారు. దీనిపై విచారణ కోసం సిట్‌ను గతంలో ఏర్పాటు చేసినా ఎవరినో ఒకరిని తీసుకొని వచ్చి అరెస్టు చూపించి పది రోజులు కాలం వెళ్లదీశారు. అసలు వారు దొరకలేదు బయట ఉన్నారని ఎమ్మెల్యే దామచర్ల పేర్కొన్నారు. ఈ సందర్భంగా విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ సైతం ఒంగోలులో ఇలాంటివి చాలా జరిగాయని అనేక మంది బాధితులు ఉన్నారని లోతైన విచాచణ అవసరమని పేర్కొన్నారు. ఈ ముఠా విక్రయించిన స్థలాల్లో ప్రభుత్వ, మున్సిపల్ స్థలాలు కూడా ఉన్నాయని వివరించారు.

జగనన్న కాలనీలో 80 శాతం ఫేక్

ఒంగోలు నగరంలో ఎన్నికలకు ముందు జగనన్న కాలనీ పేరిట 18 వేల పట్టాలు ఇచ్చారని ఎమ్మెల్యే తెలిపారు. ఇందులో 80 శాతం ఫేక్ అని అనర్హులను తమ వర్గీయులకు ఇచ్చుకున్నారని తెలిపారు. ఈ పట్టాలు పొందిన వారిలో ఉద్యోగులు, విద్యుత్ బిల్లులు చెల్లించే వారు, ఇంటి పన్నులు ఉన్నవారు ఉన్నారని దీనిపై సమగ్ర విచారణ చేపట్టాలన్నారు.

విచారణకు ఆదేశం

ఒంగోలు నగరంలో జరిగిన భూ కుంభకోణాలు, జగనన్న కాలనీలో పట్టాలజారీ, స్థలాల ఆక్రమణపై రెవిన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్, రెవెన్యూ ప్రిన్సిపల్ సెక్రటరీ ఆర్‌పి సిసోడియా కలెక్టర్ నుంచి నివేదిక కోరారు. త్వరితగతిన విచారించి నివేదిక పంపించాలని సూచించారు.

మహిళల్లో మణిపూస సావిత్రిభాయి పూలే : తేళ్ల అరుణ

ఒంగోలు, మేజర్‌న్యూస్ : నగరంలోని ఆంధ్రప్రదేశ్ మహిళాభ్యుదయ సమితి నిర్వహిస్తున్న శక్తి సదనంలో స్త్రీల ఆశాజ్యోతి, మొట్టమొదటి ఉపాధ్యాయిని అయిన సావిత్రిబాయి పూలే 195వ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. సమితి అధ్యక్షురాలు బీరం అరుణ అధ్యక్షతన జరిగిన ఈ సభలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న తేళ్ల అరుణ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎక్స్ ఎంపీపీ నాళం నరసమ్మ, సమితి కోశాధికారి బీరం అరుణ, నరసం జిల్లా ఉపాధ్యక్షురాలు మారేపల్లి సూర్య కుమారి, వార్డెన్ కమ్ సూపరింటెండెంట్ శ్రీమతి తమ్మిశెట్టి రమాదేవి, లైజన్ ఆఫీసర్ కే. శాంతి లత, గుంటుపల్లి శ్రీదేవి, సిహెచ్ కనకదుర్గ ,మలాన్ భాను, పి. నాగేంద్రమ్మ మొదలగు వారు పాల్గొని సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలదండ వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా తేళ్ల అరుణ మాట్లాడుతూ సావిత్రి బాయిపూలే మహిళల్లో మణిపూస అని,విద్య ద్వారా విముక్తిని కోరిన అద్భుతమైన మహిళా మూర్తి సావిత్రిబాయి పూలే అన్నారు. నాళం నరసమ్మ మాట్లాడుతూ ఎన్నో కష్టాలకోర్చి స్త్రీలు బయటికి రాని సమయంలో వారిని ప్రోత్సహించి స్త్రీలకు వెన్ను దన్నుగా, స్ఫూర్తిదాయకంగా నిలిచిన మహిళ ఆమె అని అన్నారు.

అగ్రహారం భూముల్లో లబ్ధిదారులకు పొజిషన్ చూపాలి : గుజ్జుల ఈశ్వరయ్య

భూములను పరిశీలించిన సిపిఐ బృందం

ఒంగోలు, మేజర్‌న్యూస్ : రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా గత ఎన్నికల సమయంలో అత్యధికంగా ఒంగోలు నగరంలోని పేదలకు ఇచ్చిన భూములకు పొజిషన్ చూపించాలని, అలాగే ఇంటి నిర్మాణానికి రూ.5లక్షలవంతుల లబ్ధిదారునికి నిధులు మంజూరు చేయాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు గుజ్జుల ఈశ్వరయ్య డిమాండ్ చేశారు. గత ఎన్నికల సమయంలో ఒంగోలులోని పేదలకు అగ్రహారం వద్ద ఇచ్చిన భూములను సిపిఐ ప్రకాశం జిల్లా బృందం పరిశీలించింది. ఈ సందర్భంగా గుజ్జుల ఈశ్వరయ్య మాట్లాడుతూ ఒంగోలు నగరంలోని పేదలకు ఇళ్ల స్థలాలు ఇస్తానని హామీ ఇచ్చానని, హామీకి అనుగుణంగా నాటి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి నిధులు మంజూరు చేయాలని, లేనిపక్షంలో తాను ఎన్నికలలో పోటీ చేయనని పేర్కొన్న మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి రూ. 200 కోట్లు నిధులు మంజూరు చేయించుకోవడమే కాకుండా అగ్రహారం వద్ద ఎకరా రూ. 35 లక్షల వంతున 280 ఎకరాలను భూమి కొనుగోలు చేశారన్నారు. ఒక్కొక్కరికి సెంటు చొప్పున 22 వేల మందికి అర్హత పత్రాలు కూడా అందించినట్టు భారీగా ప్రచారం చేసుకున్నారన్నారు. లేనిపక్షంలో ఈనెల 10వ తేదీన కలెక్టరేట్ వద్ద లబ్ధిదారులతో పేదలతో ధర్నా నిర్వహిస్తామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఆర్ వెంకట్రావు, వి హనుమారెడ్డి, కె.వీరారెడ్డి, నల్లూరి మురళి,ఆర్ రామకృష్ణ, సిపిఐ ఒంగోలు నగర కార్యదర్శి కొత్తకోట వెంకటేశ్వర్లు, శ్రీరామ్ శ్రీనివాసులు, నాయకులు యం. ఏ.సలార్, ఉప్పుటూరి ప్రకాష్ రావు, డిహెచ్పిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కరవది సుబ్బారావు, సిపిఐ మాజీ జిల్లా కార్యదర్శి ఎం. వెంకయ్య, ముత్తని అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

22 ఎకరాల భూములపై త్వరలో నిషేధం ఎత్తివేత

మొదటి పేజీ తరువాయి తిరిగి ప్రారంభిస్తామని చెప్పారు. గత ప్రభుత్వంలో మాదిరి కాకుండా ఈసారి చాలా పకడ్బందీగా రీసర్వే నిర్వహిస్తామని చెప్పారు. ప్రతి మండలంలో గ్రామాన్ని ఒక యూనిట్‌గా తీసుకొని రీసర్వే చేస్తామని, ఇందులో అధికారులు, ప్రజాప్రతినిధులు అందరూ పాల్గొంటారని చెప్పారు. ఎలాంటి హడావిడి లేకుండా ఎలాంటి తప్పులకు అవకాశం ఇవ్వకుండా రోజుకు 20 ఎకరాలు మాత్రమే ఒక టీమ్ రీ సర్వే చేస్తుందని చెప్పారు. రీ సర్వే జరిపిన గ్రామాల్లో సభలు నిర్వహిస్తే లక్షా 80వేల ఫిర్యాదులు వచ్చాయని, వాటన్నంటినీ కూడా పరిష్కరించి వారికి కొత్త పాస్ పుస్తకాలు ఇస్తామని చెప్పారు. మిగిలిన వారికి సంక్రాంతి తర్వాత కొత్త పాస్ పుస్తకాలు పంపిణీ చేస్తామని చెప్పారు. ఈ పాస్ పుస్తకంపై రాజముద్రతో పాటు క్యూఆర్ కోడ్ ఉంటుందని మంత్రి అనగాని సత్యప్రసాద్ చెప్పారు. కాగా ప్రాంతీయ సదస్సుకు మంత్రులు కొలుసు పార్థసారధి, గొట్టిపాటి రవికుమార్ కూడా హాజరయ్యారు. వీరితో పాటు హాజరైన ఎంపీలు, ఎమ్మెల్యేలు మాట్లాడుతూ 22ఏ జాబితాలో అక్రమంగా ప్రజల భూములను చేర్చారని, వాటిపై త్వరగా నిర్ణయం తీసుకోవాలని కోరారు. అలాగే ఈనాం, ఎస్టేట్ భూములను సెటిల్ చేసి పట్టాలు ఇవ్వాలని కోరారు. ఫారెస్ట్, రెవెన్యూ భూముల మధ్య స్పష్టమైన సరిహద్దులను నిర్ణయించాలని కోరారు. పట్టణాల్లో ప్రభుత్వ స్థలాల్లో ఇల్లు కట్టుకున్న సామన్యులకు వెనువెంటనే రెగ్యులరైజ్ చేయాలని కోరారు. జగన్న కాలనీల్లో అవినీతిని వెలికితీసి నిజమైన లబ్దిదారులకు త్వరగా ఇళ్ల పట్టాలను మంజూరు చేయాలని కోరారు.

ముందస్తు జాగ్రత్తలతోనే ఫ్లోరోసిస్ వ్యాధి నియంత్రణ

స్కూల్ విద్యార్థులకు అవగాహన సదస్సులో డా. అనీల్ కుమార్

అర్ధవీడు, మేజర్‌న్యూస్ : ముందస్తు జాగ్రత్తలతోనే ఫ్లోరోసిస్ వ్యాధి నియంత్రింవచ్చునని జిల్లా ఫ్లోరోసిస్ అధికారి డాక్టర్ వి.అనీల్ కుమార్ తెలిపారు. పట్టణంలోని అర్ధవీడు హై స్కూల్‌లో విద్యార్థులకు ఫ్లోరోసిస్ వ్యాధిపై అవగాహన సదస్సును నిర్వహిం చారు. ఫ్లోరోసిస్ వ్యాధి ముఖ్యంగా త్రాగు నీటిలో ఫ్లోరిన్ శాతం అధికంగా ఉండడం వల్ల వస్తుందని వివరించారు. దంతాలు, ఎముకలు బలహీనపడి ఆరోగ్యం బలహీనపడుతుందని తెలిపారు. మల్టీ విటమిన్ కాల్షియం, విటమిన్ సి అధికంగా అధికంగా తీసుకోవడం వల్ల ఈ జబ్బును నియంత్రణ వచ్చేనని తెలిపారు. ఈ జబ్బు అంగవైకల్యం ఉన్నవారికి ప్రభుత్వం నుంచి వారికి కావాల్సిన వీల్ చైర్స్, చేతి కర్రలలతో పాటు తదితర పరికరాలు అందిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అర్ధవీడు వైద్యాధికారి డా. డి. జవహర్ కుమార్, ఎంపిహెచ్ఈవో ఐ. రమేష్, హైస్కూల్ ఇన్‌చార్జ్ హెడ్ మాస్టర్ ఎం. చంద్, తదితర సిబ్బంది పాల్గొన్నారు.

జూదరులు అరెస్ట్

కనిగిరి, మేజర్‌న్యూస్: పేకాట ఆడుతున్న 8 మందిని అరెస్ట్ చేసినట్లు ఎస్సై టి.శ్రీరామ్ తెలిపారు. మండలంలోని కృష్ణాపురం గ్రామ సమీప పొలాల్లో పేకాట ఆడుతున్నారనే సమాచారంతో తమ సిబ్బంది తో దాడి చేసి 8 మందిని అదుపులోకి తీసుకున్నట్లు చెప్పారు. వారి వద్ద నుండి రూ.16,100లు నగదు, 5 ద్విచక్ర వాహనాలు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. అదుపులోకి తీసుకున్న వారిని శనివారం కనిగిరి కోర్టులో హాజరు పరుస్తున్నట్లు చెప్పారు. ఎక్కడైనా పేకాట ఆడినా, కోడిపందాలు నిర్వహించిన అట్టి వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.

విజయలక్ష్మి మృతదేహానికి ఎమ్మెల్యే నివాళులు

లింగసముద్రం, మేజర్‌న్యూస్: మండలంలోని ముత్యాలపాడు పంచాయతీలో తెలుగుదేశం పార్టీ నాయకుడు కాట్రగడ్డ వెంకటప్ప నాయుడు భార్య విజయలక్ష్మి శుక్రవారం మరణించారు. కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు వెంకటప్ప నాయుడు ఇంటికి వెళ్లి విజయలక్ష్మి పార్థివదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని కల్పించారు.

అద్దె ప్రాతిపదికన షాపులకు బహిరంగ వేలం

కందుకూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని పలు ప్రాంతాల్లో ఉన్న మున్సిపల్ రూములను అద్దె ప్రాతిపదికన ఇచ్చేందుకు ఈనెల 7వ తేది ఉదయం 11 గంటలకు మున్సిపల్ కార్యాలయంలో బహిరంగ వేలం నిర్వహించనున్నట్లు కమీషనర్ అనూష తెలిపారు. వైఎస్సార్ షాపింగ్‌కాంప్లెక్స్‌లోని 12,15 నెంబర్ షాపులు, స్కంధపురి వాణిజ్య సముదాయంలోని షాపు నెంబర్ 1, 2,3,7,8 షాపులు, కల్లూరి కోటేశ్వరావు షాపింగ్ కాంప్లెక్స్‌లోని షాపు నెంబర్ 6, ముత్యాలగుంట వద్ద పార్కులోని షాపును అద్దెప్రాతిపదికను ఇచ్చేందుకు బహిరంగవేలం నిర్వహించనున్నట్లు తెలిపారు. అసక్తిగల వారు మున్సిపల్ కార్యాలయంలో సంప్రదించాలన్నారు.

ఫిర్యాదులు, సలహాలు, సూచనలు స్వీకరణ

చీమకుర్తి, మేజర్‌న్యూస్: షెడ్యూల్డ్ కులముల వర్గీకరణ విషయమై ప్రత్యేక సిఫారసులు చేయుటకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వముచే నియమంచబడిన ఏక సభ్య కమీషన్ కు చైర్మన్ రిటైర్డ్ ఐఏఎస్ అధికారి రాజీవ్ రంజన్ మిశ్రా తేది: 05.01.2025 మరియు 06.01.2025లలో ప్రకాశం జిల్లా నందు పర్యటిస్తారు. తేది: 6.01.2025న ఉదయం 10.00 గంటల నండి మధ్యాహ్నం 2.00 గంటల వరకు ఒంగోలు ప్రకాశం భవనము సందలి మీకోసం మీటింగ్ హాలు నందు షెడ్యూల్డ్ కులములకు చెందిన వ్యక్తుల నుండి మరియు సంస్థల నుండి ఫిర్యాదులు స్వీకరిస్తారు.

కావున షెడ్యూల్డ్ కులముల వర్గీకరణ విషయమై పిర్యాదులు, సలహాలు, సూచనలు చేయగోరు వ్యక్తులు ఈ అవకాశమును వినియోగించుకొనవలసినదిగా చీమకుర్తి తహసిల్దార్ బ్రహ్మయ్య ఒక ప్రకటనలో కోరారు.

మంత్రి గొట్టిపాటి కలిసిన ఎంపిపి తాటికొండ

దర్శి, మేజర్‌న్యూస్: నియోజకవర్గ కూటమి ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి సహకారంతో రాష్ట్ర విద్యుతు శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్‌ని దేనవ కొండలో కలిసి మండల ప్రజల విద్యుత్ సమస్యల గురించి తాళ్లూరు ఎంపీపీ తాటికొండ శ్రీనివాసరావు మాట్లాడారు. ఈ సందర్భంగా ఎంపీపీ తాటికొండ శ్రీనివాసరావు మాట్లాడుతూ మీ మండలంలో విద్యుత్ సమస్యలు ఉంటే వాటిని వెంటనే పరిష్కారం చేస్తానని మంత్రి రవికుమార్ హామీ ఇవ్వడం జరిగిందని ఎంపీపీ తాటికొండ శ్రీనివాసరావు తెలిపారు.

ముప్పాళ్లపాడులో 'సూర్య క్యాలెండర్' ఆవిష్కరణ

హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని ముప్పాళ్లపాడు గ్రామంలో శనివారం రెవిన్యూ సదస్సులో నేటి దినపత్రిక సూర్య క్యాలెండర్‌ను మండల తాసిల్దార్ దిలీప్ కుమార్ సర్వేయర్ కాకర్ల రమణయ్య ఆధ్వర్యంలో ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు సానికొమ్ము తిరుపతిరెడ్డి పాల్గొని మాట్లాడుతూ ప్రజా సమస్యలను ప్రభుత్వానికి చేరువ చేయటంలో ముందంజలో సూర్య దినపత్రిక ఉందని పత్రికలు ఎప్పటికీ ప్రభుత్వానికి ప్రజలకు వారిదిగా ఉండి ప్రజల సమస్యను పరిష్కరించడానికి పనిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గాయం రామిరెడ్డి దేవిరెడ్డి రాజారామిరెడ్డి, చీకటి వెంకటసుబ్బయ్య, కోటపాటి శేషయ్య, కూడలి అరుణాదశరథ, దిరిశనం హనుమారెడ్డి, దరిశనం వెంకటేశ్వర్ రెడ్డి, కూరాకు బాల నారాయణ యాదవ్, పెనుమాల బాల చెన్నయ్య, దమ్ము బాలయ్య, కంచం గురుస్వామి, గూడూరు చిన్నయ్య, కొటికల బాలబాదుర్ల తదితరులు పాల్గొన్నారు.

బూచేపల్లి ట్రస్ట్ ప్రోత్సాహక ఆల్ ఇన్ వన్ కిట్స్ పంపిణీ

త్రిపురాంతకం, మేజర్‌న్యూస్: విద్యార్థులు తమ చదువుతున్న తరగతులలో ఉత్తీర్ణులై అన్ని రంగాల్లోనీ విషయాలను అవగాహన చేసుకుని ఈ దేశ ప్రజల భవిష్యత్తుకు మంచి సేవలందించే గొప్ప సాధకులు కావాలని కోరుతూ పదవ తరగతి విద్యార్థులకుఆల్ ఇన్ వన్ పుస్తకాల కిట్టును బూచేపల్లి ట్రస్ట్ వారు స్థానిక జడ్పీహెచ్ పాఠశాల విద్యార్థులకు అందజేశారు. ఈ కార్యక్రమానికి మాజీ మండల పరిషత్ అధ్యక్షుడు ఆళ్ల ఆంజనేయ రెడ్డి అధ్యక్షత వహించారు. ఈ ఆల్ ఇన్ వన్ పుస్తకాలకు ఇట్లు విద్యార్థులకు అవసరమైన మెటీరియల్ ఉంటుందని పాఠశాల ఉపాధ్యాయులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆళ్ల ఆంజనేయ రెడ్డితోపాటు ఉపాధ్యాయులు ఉడుముల శ్రీనివాస్ రెడ్డి, పెద్దపోతు శంకర్ రెడ్డి, బుక్క సముద్రం బాలకృష్ణ, ప్రధానోపాధ్యాయులు అంగిరేకుల శ్రీనివాసరావు, జే.ఆనందరావు, జాన్ సామ్యేల్, కెవి రఘురామిరెడ్డి, డి.హుస్సేన్ సాహెబ్, కే.బాలకోటయ్య, బి.శ్యామ్, సిహెచ్ ఏడుకొండలు, ఏ.గోప వనిత, సిహెచ్ మాధురి, ఎస్.రాజకుమారి, కె.శ్రీలక్ష్మి, కే.జానకి భాయ్, పలు ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు విద్యార్థులు ఈ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి

ఒంగోలు, మేజర్‌న్యూస్: నగరంలోని దామచర్ల సక్కుబాయమ్మ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో మహిళా శక్తివికాస క్షేత్రం, సాంస్కృతిక కమిటీ సంయుక్తంగా సావిత్రిబాయి పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలో సావిత్రిబాయి పులే ప్రగతిశీల సార్వత్రిక విద్యా, మహిళా సాధికారతకు చేసిన అమూల్యమైన సేవలను మనస్ఫూర్తిగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన కళాశాల ప్రిన్సిపాల్ డా.డి.కళ్యాణి మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే జీవితం, వారి పోరాటాలు, విద్యా రంగంలో ఆమె చేసిన విస్తారమైన పనిని వివరించారని ఆమె అన్నారు. "సావిత్రిబాయి పూలే అనేక సంవత్సరాల ముందు మానవ హక్కులు, సమానత్వం మరియు మహిళల విద్య కోసం పోరాడారు. కార్యక్రమం లో వై. సుష్మ, పి. యామిని అమ్మాజీ పాల్గొన్నారు.

రోటరీ ఆధ్వర్యంలో ...

అద్దంకి మేజర్‌న్యూస్: రోటరీ క్లబ్ ఆఫ్ సింగరకొండ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే 194వ జయంతి వేడుకలు పట్టణంలోని రోటరీ కార్యాలయం నందు శుక్రవారం నిర్వహించారు. ఆమె చిత్రపటం వద్ద ఘన నివాళులర్పించారు. కార్యక్రమం లో రోటరీ అధ్యక్షులు చప్పిడి వీరయ్య, కార్యదర్శి చుండూరి మురళీ సుధాకరరావు, జ్యోతి చంద్రమౌళి ఏ జి పి వై రమేష్ బాబు, పసుపులేటి ఆంజనేయులు పాల్గొన్నారు.

నేడు డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం ప్రారంభం

పిట్టలవానిపాలెం, మేజర్‌న్యూస్: మండలంలో నేడు డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం ప్రారంభం కానుంది ఇటీవల ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పాఠశాల విద్యాశాఖలో పలు పథకాల పేర్లు మార్చిన సంగతి తెలిసిందే. గత ప్రభుత్వంలో ఉన్న జగనన్న అమ్మఒడి పేరును తల్లికి వందనంగా మార్చారు, జగనన్న గోరుముద్ద పథకాన్ని డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజనంగా మార్పు చేశారు,జగనన్న విద్యా కానుక పథకాన్ని సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్రగా మార్చారు. మన బడి - నాడు నేడు పథకాన్ని.. మన బడి - మన భవిష్యత్తుగా మార్చుతూ నిర్ణయం తీసుకున్నారు. స్వేచ్ఛ పథకాన్ని బాలికా రక్ష.. జగనన్న ఆణిముత్యాలును అబ్దుల్ కలాం ప్రతిభా పురస్కారంగా మార్చారు. గత ప్రభుత్వం అప్పటి ముఖ్యమంత్రి పేరుతో పెట్టిన పథకాల పేర్లకు స్వస్తి పలుకుతున్నట్లు మంత్రి లోకేష్ ప్రకటించారు. ఆ స్థానంలో విద్యా రంగంలో విశేష సేవలు అందించిన భరతమాత ముద్దుబిడ్డల పేర్లు పథకాలకు పెట్టామన్నారు. అబ్దుల్ కలాం వర్ధంతి సందర్భంగా ఆయన స్ఫూర్తితో పథకాలకు కొత్త పేర్లు పెట్టినట్లు తెలియజేశారు.

సృజనాత్మకతను వెలికితీసేందుకు వైజ్ఞానిక ప్రదర్శనలు

బాపట్ల మేజర్‌న్యూస్: విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను, పరిశోధనాశక్తిని వెలికితీస్తూ ప్రోత్సహించే లక్ష్యంతో బాపట్ల జిల్లా స్థాయి బాల వైజ్ఞానిక ప్రదర్శన 2024-25 జరుగుతుందన్నారు. బాపట్ల నియోజకవర్గ శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు. మున్సిపల్ హై స్కూల్ లో శుక్రవారం బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భావిశాస్త్రవేత్తలుగా మారెందుకు సైన్స్ ఫెయిర్ లాంటి ప్రదర్శనలు తోడ్పడతాయని అన్నారు. విద్యార్థులు ఇలాంటి కార్యక్రమాలలో పాల్గొనడం ద్వారా సైన్స్ పట్ల ఆసక్తి పెంపొందించుకుంటారన్నారు. సమాజానికి ఉపయోగపడే నూతన ఆవిష్కరణలు మీ ద్వారా సాధ్యం కావాలన్నారు. అబ్దుల్ కలాం, మోక్షగుండం విశ్వేశ్వరయ్య లాంటి వారి జీవితాలను స్ఫూర్తిగా తీసుకొని సైన్స్ ఫెయిర్ లో రాణించి రాష్ట్రానికి మంచి పేరు తేవాలన్నారు. అనంతరం వైద్య వైజ్ఞానిక ప్రదర్శన ప్రారంభించి, ప్రయోగ ప్రదర్శనలను తిలకించి విద్యా ర్థులతో ముఖాముఖి మాట్లాడారు. డీఈవో పురుషోత్తం మాట్లాడుతూ ఎందరో శాస్త్రవేత్తలు కనిపెట్టిన పరిశోధనల గురించి వివరించారు. సృజనా త్మకంగా ఆలోచించి మంచి ప్రాజెక్టులు రూపొందించాలని సూచించారు. సమగ్ర శిక్ష అడిషనల్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ ఎం నాగిరెడ్డి మాట్లాడుతూ రాబోయే తరానికి కావలసినటువంటి అనేక సాధనాలను కనిపెట్టే బాధ్యత మీపై ఉందన్నారు. ఉప విద్యాశాఖ అధికారులు ఎ శ్రీనివాసరావు, జి వెంకటేశ్వర్లు, మండల విద్యాశాఖ అధికారులు డి ప్రసాదరావు నిరంజన్ జిల్లా సైన్స్ అధికారి మహమ్మద్ సాదిక్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రాజశ్రీ సైన్స్ కో ఆర్డినేటర్లు ఎ శ్రీనివాస రావు,పవని భాను చంద్ర, వై.వై.రావు, సికిందర్ మీర్జాన్ వివిధ మండలాల ఎంఈఓలు ప్రధానోపా ధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

'నేటి దినపత్రిక సూర్య' క్యాలెండర్‌ను ఆవిష్కరించిన సిఐ

గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని పోలీస్ స్టేషన్ నందు నేటి దినపత్రిక సూర్య 2025 నూతన సంవత్సర క్యాలెండర్ ను గిద్దలూరు అర్బన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ సురేష్ చేతుల మీదుగా ఆవిష్కరించబడినది. ఈ కార్యక్రమంలో ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులు మోతుకూరి నెమలిగుండం, రసూల్, రహిమాన్, కుమార్, శేఖర్, రఫీ, సత్యనారాయణ, శివ కోటేశ్వరరావు, రఫీ, రమేష్, మున్న, సుధీర్, గంగాధర్, అశోక్, ఖాజా హుస్సేన్, అశోక్ తదితరులు పాల్గొనడం జరిగింది.

కూటమి గ్రామ సమస్యల పరిష్కారం కోసం గ్రామ నడక

వేటపాలెం, మేజర్‌న్యూస్: భారతదేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ఆశయాలకు అనుగుణంగా సుస్థిరమైన గ్రామ స్వరాజ్య స్థాపన లక్ష్యంలో భాగంగా ఎన్డీఏ కూటమి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆశయాలకి అనుగుణంగా 'గ్రామ నడక' అనే విన్నూత కార్యక్రమంను పందిళ్లపల్లి ఎన్డీఏ కూటమి టీడీపి, జనసేన పార్టీల నాయకులు సంయుక్తంగా రూపొందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం పందిళ్ళపల్లి గ్రామంలో అపరిస్కృతముగా ఉన్నటువంటి సమస్యలను తెలుసుకుంటూ వాటిని పరిష్కరించాలనే అనే ఉద్దేశంతో ఎన్డీఏ కూటమి నాయకుల ఆధ్వర్యంలో పందిళ్ళపల్లి గ్రామపంచాయతీ (సచివాలయం ఒకటి నుండి) పంచాయతీ కార్యదర్శి మాల్యాద్రి సహకారంతో ప్రారంభించడం జరిగింది. మొదటగా ఆర్ అండ్ బి రహదారినీ ఆక్రమించి ముందుకి వచ్చినటువంటి కట్టడాలను, వ్యాపార సముదాయాలను గుర్తిస్తూ, ట్రాఫిక్ కి అంతరాయం లేకుండా రోడ్డు మీద వాహనాలు లేకుండా చూసుకోమని చెబుతూ, వాళ్ళందరికీ మౌఖికంగా తెలియపరచడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి టీడీపి గ్రామ అధ్యక్షులు పెరిశెట్ల బాలచంద్ర, జనసేన నాయకుడు ఆర్‌కె నాయుడు, వేటపాలెం మండల ప్రధాన కార్యదర్శి పల్లపాలు శ్రీనివాసరావు, కొలుకుల బాలసుబ్రమణ్యం, యారాసు బసవేశ్వరరావు, కోనంకి శ్రీనివాసరావు,నాసక వెంకటేశ్వర్లు, జనసేన పార్టీ ఉమ్మడి ప్రకాశం జిల్లా చేనేత వికాస విభాగ ప్రధాన కార్యదర్శి దోగుపర్తి లలిత్ కుమార్, చెరుకూరి లోకేష్, టీడీపి కార్యకర్తలు గద్దె శ్రీనివాసరావు, బొడ్డు వెంకట సుబ్బారావు, ఒకటవ సచివాలయం సిబ్బంది పాల్గొనడం జరిగినది.

పేరలి గ్రామ సర్పంచ్‌గా వీరయ్య

కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెం మండలం పేరలి గ్రామ సర్పంచ్ గా గొర్రుముచ్చు వీరయ్య ప్రమాణ స్వీకారం చేయగా, అధికారులు నియామక పత్రాలు అందజేశారు.వివరాలలోకి వెళ్ళితే పేరలి పంచాయతీ సర్పంచి మల్లెల వెంకటేశ్వర్లుపై ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ జడ్జి కోర్టు (గుంటూరు) అనర్హత వేటు వేసింది. 2021 ఫిబ్రవరి 9న నిర్వహించిన పంచాయతీ ఎన్నికల్లో భాగంగా పేరలి సర్పంచి ఎన్నికల్లో గొర్రెముచ్చు వీరయ్యపై అదే గ్రామానికి చెందిన మల్లెల వెంకటే శ్వర్లు 141 ఓట్ల ఆధిక్యంతో గెలుపొందాడు.పంచాయతీ పరిధిలో మొత్తం 12 వార్డులు ఉండగా వెంకటేశ్వర్లుకు ఏ వార్డులోనూ ఓటు హక్కు లేదు. అతని ఆధార్, రేషన్, బ్యాంకు ఖాతాలు మల్లెల వెంకటేశ్వర్లు పేరుతోనే ఉన్నాయి. కానీ ఓటరు జాబితాలో మాత్రం ఆయన పేరు మల్లెల ఆదాంగా ఉంది. ఆదాం ఓటరు కార్డును రుజువుగా సమర్పించి అతను నామినేషన్ దాఖలు చేశాడు. నామినేషన్ ఫారంలో తప్పుడు సమాచారాన్ని పొందుపరచి అధికారులను తప్పుదోవ పట్టించి మోసపూరిత విధానాలతో కుట్రచేసి గెలుపొందిన వెంకటేశ్వర్లు ఎన్నిక చెల్లదని వీరయ్య ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ జడ్జి కోర్టు గుంటూరు దృష్టికి తీసుకెళ్లాడు. విచారణ చేపట్టిన కోర్టు మల్లెల వెంకటేశ్వర్లు ఎన్నిక చెల్లదని, అతనిని సర్పంచి పదవికి అనర్హుడిగా ప్రక టించి రెండో స్థానంలో నిలిచిన వీరయ్యను సర్పంచిగా ప్రకటించాలని 2024 నవంబరు 7న తీర్పు ఇచ్చింది. కోర్టు ఆదేశాల మేరకు గొర్రెముచ్చు వీరయ్యను సర్పంచిగా నియమిస్తూ కలెక్టర్ వెంకట మురళి తాజాగా ఉత్తర్వులు జారీ చేశారు.దీంతో 1091 ఓట్లు సాధించి 2 వ స్థానంలో ఉన్న వీరయ్య ప్రమాణ స్వీకారం చేశారు.

మున్నంగి సీ ఫుడ్స్ వేస్ట్ వాటర్‌ను పరిశీలించిన ఆర్డీవో

జరుగుమల్లి, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని జరుగుమల్లిలో మున్నంగి సీ ఫుడ్స్ నుంచి వేస్ట్ వాటర్ పాలేరులో కలుస్తున్నాయని ఫిర్యాదులు జిల్లా కలెక్టర్‌కి స్పందనలో ఇవ్వడం జరిగిందన్నారు. దీంతో జాయింట్ కలెక్టర్ అదే సమయంలో ఆర్డిఓ లక్ష్మీ ప్రసన్న జరుగుమల్లిలో ఉన్న మున్నంగి సీ ఫుడ్స్ నుంచి వస్తున్న వేస్ట్ వాటర్ ఎక్కడికి పోతుంది అని ప్రదేశాన్ని ప్రదర్శించారు. పొల్యూషన్ అధికారులు శాంపిల్‌తీసి టెస్టుకి పంపియాలని ఆమె ఆదేశించారు. గత 15 రోజుల క్రితం పొల్యూషన్ అధికారులు శాంపిల్ తీయడం జరిగిందని ఆర్డిఓ చెప్పారు అయినప్పటికీ ఆర్డిఓ మళ్ళీ పొల్యూషన్ తప్పనిసరిగా తీయాలని తీసి పంపించి నివేదికను జాయింట్ కలెక్టర్‌కి పంపించాలన్నారు. దీంతో మున్నంగి సీ ఫుడ్స్ ప్రతినిధి తన పరిధిలో ఉన్న పొలాల్లోకి తన వేస్ట్ వాటర్ పోతుందని పాలేరుకి పోవడం లేదని ఆర్‌డిఓకు వివరించారు. దీంతో ఆర్డీవో స్పందన అర్జీ ఇవ్వటంతో జాయింట్ కలెక్టర్ ఆదేశం వరకు ఇక్కడ రావడం జరిగిందని ఆమె చెప్పారు. ఆర్డీవో వెంట తాసిల్దార్ బి.జనార్ధన్, ఆర్ఐ ప్రసన్న లక్ష్మి, వీఆర్వో చైతన్య పాల్గొన్నారు.

హైందవ మహా శంఖారావం ప్రదర్శన

కందుకూరు, మేజర్‌న్యూస్: హిందూ దేవాలయాలకు స్వయం ప్రతిపత్తి, రక్షణ, సమాజ సంరక్షణ కోసం జరుగుతున్న హైందవ శంఖారావానికి పుర ప్రజలనుంచి మంచి స్పందన లభించింది. ఈ సందర్భంగా ర్యాలీ నిర్వహించారు. శ్రీఅంకమ్మతల్లి దేవాలయం ప్రాంగణము నుండి వందలాది ద్విచక్ర వాహనాలపై కాషాయ ధ్వజాలను చేబూని ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విశ్వ హిందూ పరిషత్ బాధ్యులు, ఆర్ఎస్ఎస్., బిజెపి. నాయకులు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ బృహత్ ప్రదర్శనలో ప్రముఖ ప్రజా వైద్యులు డాక్టర్ తన్నీరు మల్లికార్జున ప్రధాన భూమిక పోషించారు

తహసీల్దార్ కృష్ణారెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన టిడిపి పట్టణ అధ్యక్షులు కుద్దూస్, నాయకులు

పొదిలి, మేజర్‌న్యూస్: పట్టణ అధ్యక్షులు ముల్లా కుద్దూస్, చిన్న, పెద్ద చెరువుల చైర్మన్లు చాగంటి వెంకట్రావు, పెద్ద చైర్మన్ మస్తాన్, యువ నాయకుడు దంతులూరి వెంకట్రావు,బొడ్డు సుబ్బయ్య,వైస్ చైర్మన్ జిలాని జనసేన పార్టీ నరేంద్ర, వెంకటనారాయణ కలిసి పూలమాల, శాలువతో సత్కరించారు.నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

ఉత్సాహంగా అంధుల ఆటల పోటీలు

ప్రారంభించిన కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా

ఒంగోలు, మేజర్‌న్యూస్ : లూయీ బ్రెయిలీ జన్మదినోత్సవ వేడుకలు పురస్కరించుకుని ప్రకాశం, బాపట్ల జిల్లాలోని అంధులకు ఒంగోలులోని డి.ఆర్.ఆర్.యం ప్రభుత్వ పాఠశాల, సంతపేట, ఒంగోలులో ప్రత్యేక ఆటల పోటీలను నిర్వహించారు. జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా జెండా ఊపి ప్రారంభించారు. క్రీడల్లో అంధులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

ఈ పోటీలలో ప్రత్యేక అతిథులుగా ముఖ్య కార్యనిర్వహన ధికారి, జిల్లా ప్రజా పరిషద్ చిరంజీవి, డి.ఆర్.డి.ఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ టి.రవికుమార్, యస్.సి కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అర్జున్ నాయక్, బి.సి సంక్షేమ శాఖ అధికారి యం.అంజలా, జిల్లా గ్రంధాలయ సంస్థ సెక్రటరీ కే.ఆదిలక్ష్మి, మైనారిటీ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కే.ధనలక్ష్మి, జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి రాజేశ్వరి, ప్రకాశం జిల్లా పాటశాల గేమ్స్ సెక్రటరీ మొహమ్మద్ హజీర బేగం, వివిధ పాఠశాల పీ.ఈ.టిలు, శాఖ సహాయ సంచాలకులు, నిర్వహణాధికారి జి. అర్చన పాల్గొన్నారు.

'సూర్య' క్యాలెండర్ ఆవిష్కరణ



చీమకుర్తి, మేజర్‌న్యూస్: నేటి దినపత్రిక సూర్య 2025 క్యాలెండరును చీమకుర్తి మండలంలోని మర్రి చెట్లపాలెం గ్రామములోని శ్రీకార్తికేయ పాలిక్లినిక్‌లో డాక్టర్ జొన్నలగడ్డ శివకృష్ణ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డాక్టర్ జె శివకృష్ణ మాట్లాడుతూ రెండు తెలుగు రాష్ట్రాలలో ప్రజా సమస్యల కోసం అలుపెరగని పోరాటం చేస్తూ నిరంతరం ప్రజల పక్షాన పోరాడుతున్న పత్రిక నేటి దినపత్రిక సూర్య అని కొనియాడారు. కరోనా లాంటి విపత్తు సమయంలో ఎన్నో ఆటుపోట్లు ఎదుర్కొని ప్రజా సమస్యలపై పోరాటం చేసిన పత్రిక నేటి దినపత్రిక సూర్య అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చీమకుర్తి సూర్య సీనియర్ రిపోర్టర్ ఎం.వి. రమణారావు, డి.వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

హైస్కూల్లో ఘనంగా న్యూ ఇయర్ వేడుకలు

కొత్తపట్నం, మేజర్‌న్యూస్ : నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని కొత్తపట్నం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో న్యూ ఇయర్ వేడుకలు ప్రధానోపాధ్యాయులు ఎం. శ్రీదేవి అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. మొదట పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది ప్రధానోపాధ్యాయురాలు ఎం.శ్రీదేవిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించి సత్కరించారు. అనంతరం కేకును కట్ చేశారు. ఈ కార్యక్రమానికి మండల విద్యాశాఖ అధికారులు తులసి కుమారి పద్మావతి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంఈఓ పద్మావతి మాట్లాడుతూ జిల్లాలోనే ఎక్కువ విద్యార్థులు, ఉపాధ్యాయులు ఉన్నటువంటి ఈ పాఠశాలలో హెచ్ఎంగా పనిచేయడం చాలా కష్టమని దానిని అధిగమించి ఉపాధ్యాయుల సహాయ సహకారాలతో హెచ్ఎం పాఠశాల గ్రూపు రేఖలు మార్చినట్లు ఆమె తెలిపారు. హెచ్ఎం ఎం.శ్రీదేవి మాట్లాడుతూ ఉపాధ్యాయులు ఇచ్చిన సహకారం మరువలేనిదని తాను హెచ్ఎంగా కొనసాగినంత కాలం సహాయ సహకారాలు ఇలాగే అందించాలని ఆమె కోరారు. కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సావిత్రిబాయిపూలే ప్రతి ఉపాధ్యాయునికి ఆదర్శం

కొత్తపట్నం, మేజర్‌న్యూస్: సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా కొత్తపట్నం మండలం నందు బహుజన టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఇరువురు మండల విద్యాశాఖాధికారులు, హైస్కూల్ ప్రధానోపాధ్యాయురాలు ఎం.శ్రీదేవిలచే డైరీ, క్యాలెండర్ ఆవిష్కరించారు. జరిగింది. ఈ సందర్భంగా ఎంఈఓ పద్మావతి మాట్లాడుతూ క్రాంతి జ్యోతి సావిత్రిబాయి పూలే ప్రతి ఉపాధ్యాయునికి ఆదర్శమని ఆమె జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని ప్రతి ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ-1 తులసి కుమారి, ఎంఈఓ.-2 పద్మావతి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎం. శ్రీదేవి లను ఎం ఆర్ సి నందు ఘనంగా సన్మానించటం జరిగింది. ఈ కార్యక్రమంలో కొత్తపట్నం మండల బిటిఏ నాయకులు మద్ధిరాల శరత్ చంద్రబాబు, కర్ర దేవా సహాయం, పల్లె కృష్ణమూర్తి, నన్నేసాని భాస్కర్ రావు, కొప్పోలు కిషోర్, తెలగ తోటి సంధ్యారాణి, ధనజ్యోతి, అత్తులూరి నాగమల్లేశ్వరరావు, మన్నం వసుంధర, మైనం సుజాత, సునీత, కాజమ్మ, కాకి రజనీకుమారి, ఏల్చూరి నీల, ఉపాధ్యాయినీలు, ఉపాధ్యాయులు అందరూ పాల్గొన్నారు.

ఉదయపూర్ ఎన్‌సిసి క్యాంపునకు ప్రకాశం విద్యార్థిని ఎంపిక

కందుకూరు, మేజర్‌న్యూస్: ఈనెల నాలుగవ తేదీ రాజస్థాన్ లోని ఉదయపూర్ లో ప్రారంభం కానున్న ఎన్.సి.సి డైరెక్టరేట్ క్యాంపుకు ప్రకాశం ఇంజనీరింగ్ కాలేజీ విద్యార్థిని ప్రియంవద ఎంపిక కావడం హర్ష నీయమని కరస్పాండెంట్ కంచర్ల రామయ్య ఒక ప్రకటనలో వెల్లడించారు. ఆంధ్ర ప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల నుండి 150 మందిని ఎంపిక చేశారు. ఇందులో 34(ఏ) బెటాలియన్‌లో ఉన్న 9 కళా శాలల నుండి ఇద్దరు అమ్మాయిలు ఎంపిక కాగా ఒకరు తమ కాలేజీకి చెందిన అమ్మాయి కావడం విశేషమని ఎన్.సి.సి కన్వీనర్ ఎస్.ఎన్. మీరావలి పేర్కొన్నారు. కాలేజీ యాజమాన్యం ఎన్.సి.సి నిర్వహణకు ఇస్తున్న ప్రోత్సాహం రైఫిల్ ఫైరింగ్, ట్రెక్కింగ్ తదితర పలు రంగాల్లో ప్రకాశం విద్యా ర్థులు రాణిస్తున్నారని ఎన్.సి.సి కోచ్ హిమామ్, సంతోష్‌లు అభిప్రాయం వ్యక్తం చేశారు. ఉదయ పూర్ క్యాంపుకు ఎంపికైన ప్రియంవదను ప్రిన్సి పాల్ డాక్టర్ సి.హెచ్.రవికుమార్ టెక్నికల్ డైరెక్టర్ డాక్టర్ కె.విజయశ్రీనివాస్ అభినందించారు.

హైందవ శంఖారావం సభను జయప్రదం చేయండి

దొనకొండ, మేజర్‌న్యూస్: విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో ఈ నెల 5వ తేదీన విజయవాడలో జరిగే హైందవ శంఖారావం సభను జయప్రదం చేయాలని భైరవానంద స్వామి కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దొనకొండ మండలం ప్రతి గ్రామం నుండి ఇంటికి ఒకరుగా తరలిరావాలని హైందవ శంఖారావం సభను జయప్రదం చేయాలని మన దేవాలయాలను మనమే రక్షించుకోవాలని భైరవానంద స్వామి తెలియజేశారు. సభకు వచ్చేవారు ఐదో తారీకు ఉదయం ఐదు గంటలకు ఆనంద ఆశ్రమం నుండి బస్సులు బయలుదేరుతాయని అందరు ఉదయాన్నే ఆశ్రమానికి చేరుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పూజారి మణి బాబు శర్మ, విశ్వహిందూ పరిషత్ అధ్యక్షులు జిల్లా కార్యదర్శులు కార్యకర్తలు పాల్గొన్నారు.

టిఆర్ఆర్‌లో నేడు మధ్యాహ్న భోజనం ప్రారంభం

కందుకూరు, మేజర్‌న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం ప్రకారం ఇంటర్ విద్యార్థినీ విద్యార్థులకు డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం కందుకూరులోని టిఆర్ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులకు ఈనెల 4వ తేదినుంచి ప్రారంభించనున్నట్లు ప్రిన్సిపాల్ ఫేక్ నాగూర్ వలి తెలిపారు.

ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కందుకూరు నియోజకవర్గ శాసన సభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు, కందుకూరు సబ్ కలెక్టర్ తిరుమని శ్రీ పూజ, మరియు కందుకూరు తహసిల్దార్ సయ్యద్ ఇక్బాల్, కందుకూరు మున్సిపల్ కమిషనర్ కే.అనూష తదితరులు పాల్గొంటారని కావున కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు.

నిరుపేద కుటుంబానికి బియ్యం పంపిణీ

కర్లపాలెం, మేజర్‌న్యూస్: అబ్దుల్ కలాం ఫౌండేషన్ కర్లపాలెం ద్వారా ప్రతి శుక్రవారం సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని ఫౌండేషన్ ప్రెసిడెంట్ ,గ్రామ ఉప సర్పంచ్ పఠాన్ అహ్మద్ బాష తెలిపారు.కర్లపాలెం అబ్దుల్ కలాం ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఛందోలుకు చెందిన నిరుపేద కుటుంబం కు 10 కేజీల బియ్యం పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పఠాన్ అహ్మద్ బాష మాట్లాడుతూ పేదలకు ప్రతి శుక్రవారం బియ్యం ,నిత్యావసర సరుకులు ,దుప్పట్లు ,అనారోగ్యంగాఉన్న వారికి ఆర్థిక చేయూత అందించడం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో షేక్ బహదూర్ బాషా, షేక్ జిలాని, షేక్ గఫూర్ తదితరులు పాల్గొన్నారు.

సాధనతోనే మంచి ఫలితాలు

నగరం, మేజర్‌న్యూస్ : స్థానిక శ్రీ వెలగపూడి రామకృష్ణ స్మారక కళాశాల క్రీడాకారులు యూనివర్శిటీ స్థాయి నుంచి ఇంటర్నేషనల్ స్థాయికి చేరి 16 మెడల్స్ తీసుకు రావటం అభినందనీయమని విశ్రాంత బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా సెక్రటరీ, సిబిఎస్ఈ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ డిపార్టుమెంట్ మాజీ డైరెక్టర్ డాక్టర్ కెసిహెచ్ పున్నయ్య చౌదరి అన్నారు. శుక్రవారం కళాశాలలో నిర్వహించిన స్పోర్ట్స్ డే వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ పట్టుదలతో ఎలాంటి విద్యనైనా సాధన చేస్తే మంచి ఫలితాలు వస్తాయన్నారు. కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ కరస్పాండెంట్ వల్లభనేని బుచ్చయ్య చౌదరి, వైస్ ప్రెసిడెంట్ ఎన్‌వికె ప్రసాద్, అకడమిక్ డైరెక్టర్ వి. వెంకటేశ్వరరావు, ప్రిన్సిపల్ డాక్టర్ అనగాని హరికృష్ణ, ఇంటర్మీడియెట్ ఇన్‌చార్జి ప్రిన్సిపల్ ఎ. శ్రీనివాసరావు, ఫిజికల్ డైరెక్టర్ వి. సాంబమూర్తి, సూపరింటెండెంట్ పి. అమరేష్‌రెడ్డి, అధ్యాపకులు పి. శ్రీనివాసరావు, సురేష్‌బాబు, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

5న శంఖారావానికి తరలిరండి

పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: మండలంలోని తదితర గ్రామాల నుండి అధిక సంఖ్యలో పాల్గొని 5వ తేదీన విజయవాడలో జరగబోయే హైందవ శంఖారావం సభకు హిందువులందరూ తరలి రావాలని హైందవ శంఖారావ సభ జిల్లా మీడియా కన్వీనర్ తంగిరాల అశోక్ రెడ్డి, ఆర్ఎస్ఎస్ మార్కాపురం గ్రామీణ ఖండ కార్యవాహ తంగిరాల కిషోర్ రెడ్డిలు శుక్రవారం పిలుపునిచ్చారు. హిందూ దేవాలయాలు స్వయం ప్రతిపత్తి ఇవ్వాలనే డిమాండ్‌తో సుమారు 60 ఎకరాల లో భారీ సభను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వాలు హిందూ దేవాలయాలను తమ ఆధీనంలో పెట్టుకొని ఇష్టం వచ్చినట్లు చేస్తున్నారని తంగిరాల అశోక్ రెడ్డి, కిషోర్ రెడ్డిలు తెలిపారు. హైందవ శంఖారావం సభకు, ప్రతి ఒక్క హిందువు తరలివచ్చి సభను జయప్రదం చేయాలని గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.

వెంగయ్యకి న్యాయవాదిగా డాక్టరేట్

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండల టిడిపి అధ్యక్షుడు బొమ్మ న బోయిన వెంకటేశ్వర్లు(వెంగయ్య) న్యాయవాదిగా పిహెచ్‌డి డాక్టరేట్ సాధించారు. ఈ సందర్భంగా అనం తపురం శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాల యం లాకళా శాలలో విశ్వవిద్యాలయం న్యాయశాస్త్ర వేత్తల సమక్షంలో న్యాయసంబంధిత అంశాలపై విధివి ధానాలు మెళకువలు తదితర విషయాలపై విశ్లేషణ ఉపన్యాసాలను వివరించి న్యాయశాస్త్రవేత్తల అభినం దనలు అందుకుని పిహెచ్‌డి డాక్టరేట్ సాధించారు. ఈ సందర్భంగా డాక్టరేట్ పొందిన వెంగయ్యను నియోజకవర్గ మండల నాయకులు, అభిమానులు, మిత్రులు అభినందనలు తెలిపారు.

భూసమస్యల పరిష్కారానికి రెవెన్యూ సదస్సులు

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: రైతులకు సంభందించి భూసమస్యల పరిష్కారానికి రాష్ట్రప్రభుత్వం ప్రత్యేకంగా గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు ప్రజలు, రైతులు రెవెన్యూ సదస్సులను ఉపయోగించుకోవాలని మండల తహశీల్దార్ డి.మంజునాథరెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని అరివేముల, కోమటిగుంట్ల గ్రామాల రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల రెవెన్యూ పరిధిలో రైతుల భూసమస్యలపై ఫిర్యాదులు స్వీకరించారు. అనంతరం తహశీల్దార్ మాట్లాడు తూ రైతులకు ప్రజలకు సంభందించి భూసమస్యలకు శాశ్వత పరిష్కారానికి ప్రభుత్వం మీభూమి మీహక్కుగా రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు అదేవిధంగా రైతులు తమ సమస్యలకు సంభందించి సరైన పత్రాలు అందజే యాలని సక్రమంగా ఉన్న దరఖాస్తులు వెంటనే పరిష్కరిస్తు న్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ మంజునా థరెడ్డి, వీఆర్వోలు మాలకొండయ్య, కె.విష్ణు, రెవెన్యూ సిబ్బంది, నాయకులు రైతులు, ఆయా గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

శ్రీ రాజ్యలక్ష్మి అమ్మవారికి లక్ష కుంకుమార్చన

వేటపాలెం, మేజర్‌న్యూస్: మండలం రావూరిపేటలోని శ్రీ చెన్నకేశవ స్వామి దేవస్థానం నందు ధనుర్మాసం మహోత్సవ కార్యక్రమాలలో భాగంగా శుక్రవారం ఉదయం 10 గంటలకు శ్రీ రాజ్యలక్ష్మి అమ్మవారికి లక్ష కుంకుమార్చన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో కన్యలు, ముత్తైదువులు విశేషంగా పాల్గొని శ్రీ రాజ్యలక్ష్మి అమ్మవారిని భక్తిశ్రద్ధలతో ఆరాధించారు. లక్ష కుంకుమార్చన లో పాల్గొన్న మహిళలకు, తిలకించడానికి వచ్చిన భక్తులకు ఆలయ ప్రాంగణంలో అన్న వితరణ కార్యక్రమం కమిటీ వారు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా శ్రీరామ సేవా సంఘం రావూరిపేట అధ్యక్షులు కొత్త వాసు మాట్లాడుతూ, ధనుర్మాసం సందర్భంగా రావూరిపేట శ్రీచెన్నకేశవ స్వామి ఆలయంలో జరుగుచున్న ఈ సేవా కార్యక్రమాలలో భక్తు లుగా విరివిగా పాల్గొనాలని కోరుతూ 4వ తేదీ శనివారం ఉదయం 10 గంటలకు 108 సార్లు హనుమాన్ చాలీసా పారా యణం జరుగుతుందని కనుక భక్తులు హాజరుకావాల ని కోరారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షులు గట్టా రమేష్, దగుప తి వెంకట సుబ్బారావు, ప్రధాన కార్యదర్శి హనుమా లశెట్టి వెంకట సురేష్, సహ కార్యదర్శులు శిఖాకొల్లి సూర్య ప్రకాష్, శనగపల్లి శ్రీకృష్ణ మోహన్, కోశాధికారి దూగుబత్తి బాలకృష్ణ, కార్యనిర్వాహ సభ్యులు సలహా సంఘం సభ్యులు పాల్గొన్నారు.

రెవెన్యూ సదస్సుల ద్వారా సమస్యకు పరిష్కారం

టంగుటూరు, మేజర్‌న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెవిన్యూ సదస్సులు ద్వారా భూ సమస్యలను పరిష్కరిస్తున్నట్లు మండల తహసిల్దార్ గుండ్ల తోటి ఆంజనేయులు పేర్కొన్నారు. మండలంలోని ఎం.నిడమనూరు గ్రామంలో శుక్రవారం జరిగిన రెవెన్యూ సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడుతూ గ్రామంలోని భూమి యజమానులకు సమస్యలు ఉంటే రెవెన్యూ సదస్సులో అర్జీలు స్వీకరిస్తామని తెలిపారు. స్వీకరించిన అర్జీలలో రికార్డులు పరిశీలించి రికార్డులు సక్రమంగా ఉంటే భూమి యజమానులకు న్యాయం చేస్తామని తెలిపారు. ఆన్లైన్లో ఎక్కువ పోవటం కానీ, పాస్ బుక్కులు లేకపోయినా, ఏ సమస్య అయినా గ్రామస్తులు అర్జీ ద్వారా తమ దృష్టికి తీసుకురావాలని వాటికి సాధ్యమైనంత వరకు త్వరగా పరిష్కారం చూపుటకు కృషి చేస్తామని తహసిల్దార్ తెలిపారు. ఈ సదస్సులో మండల రెవిన్యూ ఇన్స్పెక్టర్ హనుమంతరావు, సర్వేయర్ నందయ్య, రెవిన్యూ సిబ్బంది, టిడిపి నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

పోలేరమ్మ ఆలయంలో మాదాసి ప్రత్యేక పూజలు

జరుగుమల్లి, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని కామేపల్లి గ్రామంలో వేంచేసి ఉన్న పోలేరమ్మ దేవస్థానం ఆలయంలో శుక్రవారం మాజీ పిడిసిసి బ్యాంక్ చైర్మన్ డాక్టర్ మాదాసి వెంకయ్య ఆలయంలో అమ్మవారి వద్ద ప్రత్యేక పూజ కార్యక్రమాలు చేపట్టారు. సింగరాయకొండ మండలం శానంపూడి గ్రామ నాయకులు వెంకటరావు కుమారుడి పుట్టినరోజు వేడుకలు అమ్మవారి ఆలయంలో చేపట్టారు. ఈ కార్యక్రమంలో గ్రామ వైసీపీ నాయకులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైద్య విభాగం మాజీ అధ్యక్షులు డాక్టర్ బత్తుల అశోక్ కుమార్ రెడ్డి, శానంపూడి సీనియర్ నాయ కుడు శంకర్, కరీం, మూలగుంటపాడు మాజీ సర్పంచ్ చుక్క కిరణ్ కుమార్, మాజీ ఎంపీటీసీ షేక్ సలీం పాల్గొన్నారు.

కుట్టుమిషన్ బహుకరణ

మార్టూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని అమ్మ ఆశ్రమంలో టైలరింగ్ శిక్షణ పొందిన మార్టూరుకు చెందిన పేద యువతి షేక్ ముబీనా బేగంకు ఇన్నర్ వీల్ క్లబ్ మార్టూరు వారు కుట్టు మిషను సహాయంగా అందించారు. టైలరింగ్ ఉచిత శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించి పేద మహిళ అభ్యున్నతకై కుట్టు మిషన్‌ను ఉచితంగా అందించిన ఇన్నర్ వీల్ క్లబ్ వారికి అమ్మ ఆశ్రమం అధ్యక్షులు గుంటుపల్లి చందు ధన్యవాదాలు తెలియజేశారు. పేద మహిళల అభ్యున్నతకై మా ఇన్నర్ వీల్ క్లబ్ ఎప్పుడూ ముందుంటుందని ఇన్నర్ వీల్ క్లబ్ అధ్యక్షురాలు హబిజున్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇన్నర్ వీల్ అధ్యక్ష కార్యదర్శులు షేక్ హబీజున్, వసంత, శ్రీదేవి, మాజీ అధ్యక్షురాలు జాస్తి, అనురాధ, సభ్యులు పాల్గొన్నారు.

కులగణనలో తప్పులను సరిచేయాలి

హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని హాజీపురం సీతారాంపురం కూటాగుండ్ల ముప్పాళ్ల పాడు గ్రామ సచివాలయాల్లో ఎస్సీ కులగణన జాబితాలను భారత రాజ్యాంగ పరిరక్షణ ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి అధ్యక్షులు కొటికల బాలబాదుర్ల పరిశీలించారు. అనంతరం జాబితాలో అవకతవకలు జరిగాయన్నారు. ఎస్సీ మాల హిందూ దుబదులుగా ఎస్సీ మాల క్రిస్టియన్‌గా చేర్చడం జరిగింది. అలాగే మాల కులం బదులు మాదిగ కులం చేర్చడం జరిగింది దయచేసి అధికారులు సహకరించి తప్పులను సరిచేయాలని తెలియజేయడం జరిగింది.

డిజిపిని కలసిన ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర

కనిగిరి, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి శుక్రవారం రాష్ట్ర డిజిపి ద్వారకా తిరుమలరావును మంగళగిరిలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పుష్పగుచ్చం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి

కనిగిరి, మేజర్‌న్యూస్: పట్టణంలోని వైసీపి కార్యాలయంలో సావిత్రిబాయి పూలే 193 వ జయంతి కార్యక్రమాన్ని నాయకులు నిర్వహించారు. ఈ సందర్భంగా సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఎంపిపి దంతులూరి ప్రకాశం, మున్సిపల్ వైస్ చైర్మన్ పులి శాంతి, జడ్పిటీసి ఎమ్.కస్తూరిరెడ్డి మాట్లాడుతూ మహిళల అభ్యుదయం కోసం అహర్నిశ లు శ్రమించి వారి విద్యాభివృద్ధి కోసం యెనలేని కృషి చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపి నాయకులు ఎస్‌వి గోవర్ధన్ రెడ్డి, ఎస్సీ సెల్ నాయకులు కటికల వెంకటరత్నం, హనుమంతుని పాడు మండల సీనియర్ నాయకులు ఆదినా రాయణ రెడ్డి, గొబ్బిళ్ళ శ్రీను పాల్గొన్నారు.

పూలే 194వ జయంతి

పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల చిన్న దోర్నాల నందు జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవం(సావిత్రి బాయ్ పూలే జయంతి) సందర్భంగా ముందుగా సావిత్రి జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమం లో భాగంగా పాఠశాలలోని మహిళా ఉపాధ్యాయురాలు కోటీశ్వరిని, కెజియా రాణిని, పాఠశాల ప్రధానోపాధ్యాయులు మండ్ల శ్రీనివాసులు, చైర్మన్ సుబ్బారావు సన్మానించారు. ఈ కార్యక్ర మంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

చిలుకూరుపాడులో పూలే జయంతి వేడుకలు

జరుగుమల్లి, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని చిలుకూరుపాడు గ్రామంలో ఉన్న జడ్పీ ఉన్నత పాఠశాల పాఠశాల ఆవరణలో శుక్రవారం సావిత్రిబాయి పూలే జయంతి ఉత్సవాలను ఘనంగా ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు డి.అనురాధ ఆధ్వర్యంలో చేపట్టారు. ఈ సందర్భంగా పాఠశాల మహిళా ఉపాధ్యాయులకు ఘనంగా సత్కారం కార్యక్రమం నిర్వహించారు.

మహిళలకు చదువుల తల్లి సావిత్రిబాయి పూలే

పుల్లలచెరువు, మేజర్‌న్యూస్: మండల కేంద్రంలోని యంయన్‌డికె హైస్కూల్ నందు సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను పాఠశాల కరస్పా ండెంట్ వేముల వీరయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా సావిత్రిబాయి పూలేచిత్రపటానికి పూలమాలతో నివాళులర్పించారు. అనం తరం పాఠశాల ఉపాధ్యాయులు మహిళా ఉపాధ్యాయులైన కీర్తి, నాగ మణిలను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో యంయన్‌డికె హైస్కూల్ ఉపాధ్యాయులు, ఉపాధ్యాయినీలు, విద్యార్థి, విద్యార్థినీలు పాల్గొన్నారు.

కిట్స్‌లో...

మార్కాపురం, మేజర్‌న్యూస్: స్థానిక కిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో సంఘ సంస్కర్త, తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే జయంతి, ప్రొఫెసర్ సతీష్ ధావన్ జయంతి కార్యక్రమాలు నిర్వహించినట్టు కళాశాల సెక్రటరీ అన్నా కృష్ణ చైతన్య తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

గిద్దలూరులో...

పట్టణంలోని సావిత్రి భాయి పూలే విగ్రహానికి నియోజకవర్గ బీసీ సంక్షేమ సంఘం యూత్ అధ్యక్షులు టీడీపీ యూత్ నాయకులు బోధనబోయిన అరుణ్ యాదవ్, వర్కింగ్ ప్రెసిడెంట్ చెన్నయ్య పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గిద్ద లూరు పట్టణ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు చుండి వెంకట రమణ, ప్రధాన కార్యదర్శి పడకండ్ల రమణ తదితరులు పాల్గొన్నారు.

సావిత్రి భాయి పూలేకు టిడిపి నాయకులు ఘన నివాళి

భారతదేశ తొలి మహిళా ఉపాధ్యా యురాలు సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి ఆదేశాల మేరకు స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు సావిత్రి బాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్ర మంలో గిద్దలూరు నగర పంచాయతీ చైర్మన్ పాముల వెంకట సుబ్బయ్య, పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సయ్యద్ శానేశావలి, కౌన్సిలర్లు బూనన బోయిన చంద్రశేఖర్ యాదవ్,దేమా శ్రీరాములు, లొక్కు రమేష్, షేక్ పెద్దవలి, గర్రె సుబ్బారావు, షేక్ శేక్షావలి, గడ్డం భాస్కర్‌రెడ్డి, ఓబిలిబోయిన వెంకటయ్య, గోపాల్ రెడ్డి, బైలడుగు బాలయ్య, కర్నాటి రామసుబ్బారెడ్డి, చంద్రశేఖర్, దూదేకుల దస్తగిరి, బొర్రా రాఘవేంద్ర యాదవ్, వేములపాటి చంటి, షేక్ పెద్దభాష, బద్రి భాష, సయ్యద్ రసూల్, గుర్రం దానియేలు, పానుగంటి ఇజ్రాయిల్, వేములపాటి చంటి, గిద్దలూరు మద్దిలేటి, వేముల పాటి చెన్నయ్య, మోడీగారి కృష్ణ, కావడి గురయ్య గువ్వా రంగనాయకులు, చిటికెన లలిత తదితరులు పాల్గొన్నారు.

బీసీ భవనంలో...

మార్కాపురం రూరల్, మేజర్‌న్యూస్: భారతదేశపు మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయుని సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా మార్కాపురం బీసీ భవన్‌లో జరిగినటువంటి నివాళులర్పించే కార్యక్రమంలో బీసీ సంఘం అధ్యక్షులు గోసు సుబ్బారావు యాదవ్ మాట్లాడారు. ఈ సందర్భంగా జాతీయ బీసీ సంక్షేమ సంఘం కార్యవర్గ సభ్యులు ఇల్లూరి రంగస్వామి గౌడ్, ప్రసన్న వెంకటేశ్వర స్వామి, ఆలయ కమిటీ అధ్యక్షులు టిపి వెంకటేశ్వర్లు, గౌడ సంఘం అధ్యక్షులు గజ్జ రమణ గౌడ్, నాగార్జున గౌడ్, రాంబాబు ముదిరాజ్, కే.శివ ప్రకాష్, నాగం రామకృష్ణ యాదవ్, నాగం వెంకటేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

సి.ఎస్.పురంలో..

మండలంలోని శీలంవారిపల్లె కదిరి వెంకట నరసయ్య లక్ష్మమ్మ జిల్లాపరిషత్ ప్లస్ కళాశాలలో శుక్రవారం భారత తొలి మహిళ ఉపాధ్యాయురాలు సావిత్రి భాయిపూలే జయంతి సందర్భంగా మహిళా ఉపాధ్యాయ దినోత్సవం వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా సావిత్రిబాయి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.ఈసందర్భంగా కళాశాలలో మహిళా ఉపాధ్యాయులను సన్మానించి అభినం దించారు. ఈ కార్యక్రమంలో ప్రధానో పాధ్యాయుడు యన్.తిరపతయ్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పందిళ్లపల్లి జెడ్పి హైస్కూల్‌లో...

వేటపాలెం, మేజర్‌న్యూస్: మండలంలోని జిల్లా పరిషత్ హైస్కూల్, పందిళ్ళపల్లిలో స్వర్గీయ సావిత్రి బాయి పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపా ధ్యాయునీ, ఉపాధ్యాయులు, పిల్లలు ఆమెకు పూలమాలతో, పూలతో ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మెడబలిమి శేఖరరావు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో స్టాఫ్ సెక్రటరీ బుద్ధి మోహన్‌రావు, ఉమ్మిటి వేణుగోపాలరావు, కర్ణ నాగేశ్వరరావు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

కందుకూరులో...

చదువుల తల్లి మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయిని సావిత్రిబాయి పూలే జయంతిని బి టి ఏ కందుకూరు డివిజన్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా చిత్రపటానికి రిటైర్డ్ ఉపాధ్యాయుడు కొచ్చర్ల వెంకటే శ్వర్లు పూలమాల అలంకరణ చేశారు. అనంతరం కందుకూరు డివిజన్ అధ్య క్షులు షేక్ అబ్దుల్లా మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే గొప్ప సంఘ సంస్కర్తని మహిళల హక్కుల కొరకు స్త్రీ విద్య కొరకు విశేషంగా కృషి చేశారన్నారు. కందుకూరు మండల అధ్య క్షులు మండూరు రమణయ్య మాట్లాడుతూ భారతదేశంలోని మహిళలందరూ సావిత్రిబాయి పూలేని ఆదర్శంగా తీసుకోవాలని చెబుతూ ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం కూడా సావిత్రిబాయి పూలే జయంతిని మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ రాష్ట్ర గౌరవాధ్యక్షుడు కళ్ళగుంట మోహన రావు పొన్నలూరు మండల అధ్యక్షులు కస్కుర్తి అంజయ్య వలేటివారిపాలెం మండల అధ్యక్షులు వలేటి మాలకొండయ్య ధన్యాసి కోటేశ్వరరావు కరేటి వెంకటేశ్వర్లు మెండా వెంకట్రావు ఉప్పుటూరి సుబ్రహ్మణ్యం గాలించి మాల్యాద్రి మొదలగువారు పాల్గొన్నారు.

హైందవ శంఖారావం విజయవంతం చేయాలి

గిద్దలూరు, మేజర్‌న్యూస్: ఈనెల 5తేదీన విజయవాడలో జరిగే హైందవ శంఖారావం విజయవంతం చేయాలని ఒంగోలు టౌన్ ముంగమూరు డొంక ప్రకాశం జిల్లా భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు పివి శివా రెడ్డి ఆధ్వర్యంలో బీజేపీ నాయకులతో కలసి ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో పివి శివారెడ్డి మాట్లాడుతూ ప్రతి హిందూ తప్పకుండా హాజరు కావాలని హిందూ ఐక్యతను చాటి చెప్పవలసిన అవసరం ఏర్పడిందన్నారు. అంతే కాకుండా జిల్లాలోని ప్రతి బీజేపీ నాయకుడు, కార్యకర్త హైందవ శంఖారావం విజయవంతం చేయడంలో కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి డాక్టర్ జెవి నారాయణ, జిల్లా జనరల్ సెక్రటరీలు నరాల శ్రీనివాస రెడ్డి, శివాజీ, మాజీ జిల్లా అధ్యక్షులు పులి కృష్ణారెడ్డి, గిద్దలూరు పట్టణ అధ్యక్షులు అపిసెట్టి ఉదయ్ శంకర్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

భగవాన్‌రాజుపాలెం వద్ద జాతీయ రహదారిపై ప్రమాదం

బంధువు చనిపోయాడని వెళుతూ రోడ్డు ప్రమాదంలో మృతి – పలువురికి గాయాలు

పంగులూరు, మేజర్ న్యూస్: బంధువు చనిపోయాడని చూసి రావడానికి భార్యా,భర్త వెళుతూ రోడ్డు ప్రమాదంలో భర్త చనిపోగా, భార్యకు తీవ్ర గాయాలైన సంఘటన మండలంలోని భగవాన్ రాజుపాలెం గ్రామం దాటిన తర్వాత జాతీయ రహదారిపై శుక్రవారం ఉదయం జరిగింది. వివరాల్లోకెళితే మార్టూరు మండలం తాటి వారి పాలెం గ్రామంలో బంధువు మృతి చెందాడని, అతనిని చూసి రావడానికి అద్దంకి మండలం బొమ్మనంపాడు గ్రామానికి చెందిన కే. నాగేశ్వరరావు, అతని భార్య స్కూటీపై బయలుదేరారు. జాతీయ రహదారిపై భగవాన్ రాజుపాలెం దాటిన తరువాత ఒక హోటల్ సమీపంలోకి వెళ్లేసరికి స్కూటీ వెనుక ఆటో వెళుతుంది. ఈ ఆటో వెనుక ఒంగోలు వైపు నుండి కారును డ్రైవర్ అతివేగంగా నడుపుతూ ఆటో వెనుక వైపున ఢీకొట్టాడు. ఆటో ఒకసారిగా ముందు వైపు ఉన్న స్కూటీని ఢీకొని పక్కకు రెండు పల్టీలు కొట్టింది. ఆటో ఢీకొనడంతో స్కూటీ నడుపుతున్న కే.నాగేశ్వరరావు, అతని భార్య కింద పడిపోయారు. దీంతో నాగేశ్వరావుకు బలమైన గాయాలయి అక్కడికక్కడే మరణించాడు. నాగేశ్వరావు భార్యకు తీవ్ర గాయాలయ్యాయి. ఆటోలో ఉన్న పొన్నం శ్రీనివాస రావుకు కాలు విరిగింది. అతని భార్య కవితకు స్వల్ప గాయాలయ్యాయి. ఆటోలో ఉన్న సుగుణమ్మకు చేయి విరిగింది. విషయం తెలుసుకున్న రేణింగవరం పోలీసులు, హైవే అంబులెన్స్, పంగులూరు మండల 108 వాహనం, మార్టూరు 108 వాహనం సంఘటన స్థలానికి చేరుకొని తీవ్ర గాయాలైన నాగేశ్వరరావు భార్యను, సుగుణమ్మను గుంటూరు ప్రభుత్వ వైద్య శాలకు తరలించగా, కాలు విరిగిన పొన్నం శ్రీనివా సరావును నరసరావుపేట హాస్పిటల్‌కి తరలించారు. ఆటోడ్రైవర్ నందవరపు పీరు స్వల్ప గాయాలతో బయటపడ్డాడు. మృతి చెందిన నాగేశ్వరావు మృత దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం అద్దంకి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించామని, కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు రేణింగవరం ఎస్సై వినోద్ బాబు తెలిపారు.

గోరుగుంతలపాడులో రెవెన్యూ సదస్సు

తర్లుపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని గోరుగుంతలపాడు గ్రామంలో తహసీల్దార్ యూ.విజయ భాస్కర్ అధ్యక్షతన రెవిన్యూ సదస్సు నిర్వహించారు రెవిన్యూ సదస్సుకు విచ్చేసిన తహసీల్దార్‌కు గోరుగుంతలపాడు టిడిపి నాయకులు మూల బాల వెంకటేశ్వరరెడ్డి శాలువాతో పుష్పగుచ్చంతో సాదర స్వాగతం పలికారు. అనంతరం తహసీల్దార్ ప్రజల వద్ద నుండి అర్జీలు స్వీకరించారు. అనంతరం గోరుగుంతలపాడు ఎస్‌సి కాలనీని సందర్శించారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షులు ఉడుముల చిన్న పరెడ్డి, పి.గోపినాథ్ చౌదరి, ఈఓ ఈదుల చెన్నకేశవ రెడ్డి, వీఆర్‌ఓ ఆదినారాయణ, రెవిన్యూ సిబ్బంది, సచివాలయ కార్యదర్శి కే.శుభకర్, సిబ్బంది, వీఆర్‌ఏలు పాల్గొన్నారు.

చెల్లని చెక్కు కేసులో ఏడాది జైలు శిక్ష, రూ.5 లక్షలు పరిహారం

కనిగిరి, మేజర్‌న్యూస్: నంద్యాల మండలం నూనెపల్లి గ్రామానికి చెందిన పటా అబ్దుల్ కరీం ఖాన్ పామూరు గ్రామానికి చెందిన షేక్ ఖాదర్ బాషా వద్ద రూ.7లక్షలు అప్పుగా తీసుకోని దాని తాలుకు రూ.5లక్షలకు చెక్కు ఇవ్వడం జరిగింది. ఖాదర్ బాషా చెక్కును బ్యాంకులో వేయగా చెక్కుబౌన్స్ అయ్యింది. చెక్కు బౌన్స్ కేసులో విచారణ జరిగి శుక్రవారం కనిగిరి జ్యుడిషియల్ మెజిస్ట్రేట్ ఫస్ట్ క్లాస్ న్యాయమూర్తి కె.భరత్ చంద్ర నిందితునికి ఒక ఏడాది జైలు శిక్ష, ఐదు లక్షలు పరిహారం విధిస్తూ తీర్పునిచ్చారు.

నేడు మండలంలో మంత్రి గొట్టిపాటి పర్యటన

సంతమాగులూరు మేజర్‌న్యూస్: రాష్ట్ర విద్యుత్ శాఖ మాత్యులు స్థానిక శాసనసభ్యులు గొట్టిపాటి రవికుమార్ శనివారం మండల కాంప్లెక్స్ భవనంలో జరగనున్న గ్రీవెన్స్ సెల్ కార్యక్రమానికి హాజరుకానున్నట్లు బాపట్ల పార్లమెంట్ టిడిపి అధికార ప్రతినిధి తేలప్రోలు రమేష్ బాబు తెలిపారు. బాపట్ల జిల్లా కలెక్టర్ కూడా ఈ కార్యక్రమానికి హాజరు కానున్నట్టు ఆయన తెలిపారు మండల ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవలసిందిగా తెలియజేశారు.

శ్రీలక్ష్మీ చెన్నకేశవ స్వామి హుండీ ఆదాయం రూ.5,85,374లు

మార్కాపురం, మేజర్‌న్యూస్: మార్కాపురంలోని శ్రీలక్ష్మీ చెన్నకేశవస్వామి ఆలయంలో మూడు నెలల హుండి ఆదాయం రూ.5,85,374లు ఈవో శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ గత మూడు మాసాల నుండి వచ్చినటువంటి ఉండి ఆదాయాన్ని శుక్రవారం లెక్కించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నేడు మండల సర్వసభ్య సమావేశం

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: శనివారం ఉదయం 11గంటలకు మండల పరిషత్ సర్వసభ్య సమావేశం మండల పరిషత్ అధ్యక్షుడు మూడమంచు వెంకటేశ్వర్లు అధ్యక్షతన నిర్వహించనున్నట్లు ఎంపిడిఓ యం.రంగసుబ్బారాయుడు తెలిపారు. మండలంలోని జడ్పిటిసి, వైస్ ఎంపిపిలు, ఎంపిటిసిలు, సర్పంచులు, అధికారులు సమావేశానికి రావాలని ఎంపిడిఓ తెలిపారు.

పట్టాలిచ్చిన భూములకు పాస్ పుస్తకాలివ్వాలి

ప్రభుత్వ భూముల్లో అక్రమ కట్టడాలు నిలిపివేయాలి
నియోజకవర్గంలో రెవెన్యూ సమస్యలు పరిష్కరించాలి
సీసీఎల్ఎ రెవెన్యూ కాన్ఫరెన్స్ సదస్సులో డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి

దర్శి, మేజర్న్యూస్: దర్శి నియోజకవర్గంలో ప్రభుత్వ భూములు వైసిపీ నేతల కనుసన్నలో ఉన్నాయని, ప్రభుత్వభూములను కొందరు ద్వారా సొంతం చేసుకొని వాటిపై విచారణ చేయాలని దర్శి నియోజకవర్గం టిడిపి ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి అన్నారు. సీసీఎల్ఎ కార్యాలయంలో జరిగిన మీటింగ్ లో రెవెన్యూ శాఖా మంత్రి అనగాని సత్యప్రసాద్ అధ్యక్షతన జోన్ 3 కి చెందిన నాలుగు జిల్లాల కలెక్టర్లు, ఎమ్మెల్యేలు, ఎంపీలతో ప్రాంతీయ రెవెన్యూ సదస్సుజరిగింది.ఈ సందర్భంగా డాక్టర్ లక్ష్మి మాట్లాడుతూ రైతులకు ఇబ్బందులు లేకుండా తక్షణమే భూ సమస్యలు పరిష్కరించే విధంగా రీసర్వే జరపాలని డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి కోరారు. మంగళగిరిలోని సీసీఎల్ఏ రెవెన్యూ కాన్ఫరెన్స్ హాల్లో శుక్రవారం జరిగిన రెవెన్యూ సదస్సులో దర్శి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి పాల్గొని నియోజకవర్గం లోని భూ సమస్యలపై సంబంధిత రెవిన్యూ శాఖ మాత్యులు అనగాని సత్యప్రసాద్‌కి విన్నవించారు. వెనుకబడిన దర్శి ప్రాంతంలో అనేక భూ వివాదాలు ఉన్నాయని పట్టాలిచ్చిన భూములకు పాసు పుస్తకాలు ఇవ్వడం లేదని అనేక చుక్కలు భూములు పేరుతో రైతుల ఇబ్బందులు గురవుతున్నారని 22ఏలో అనేక భూములు ఉండడం వల్ల రైతులు రిజిస్టర్లు కాక ఇబ్బందులు గురవుతున్నారన్నారు. అదేవిధంగా ఫారెస్ట్ సమీపంలోని భూములు కూడా రిజిస్టర్లు చేయడం లేదని ఏళ్ల తరబడి కొన్ని భూములు ఫారెస్ట్ ప్రాంతంలో రైతులు సాగు చేసుకుంటు న్నప్పటికీ వారికి పాస్ పుస్తకాలు, బ్యాంకులు రుణాలు ఇవ్వక చిన్న, సన్న కారు రైతులు బాధపడుతున్నారన్నారు. గత వైసిపి ప్రభుత్వం లో కోట్ల రూపాయల విలువైన ప్రభుత్వ భూములను కొందరు ద్వారా తత్వం చేసుకొని అనుభవిస్తు న్నారని వాటిపై కూడా వెంటనే సర్వే చేసి చర్యలు తీసుకోవాలని కోరారు. మా నియోజకవర్గంలో ప్రభుత్వ భూములు కొందరు వైసీపీ నేతల కనుసన్నల్లో ఉన్నాయని కూడా తెలుస్తుందన్నారు. ఈనామ్, ఎస్టేట్ భూములు ఇళ్ల స్థలాల రెగ్యులేషన్, రెవెన్యూ వివాదాలను పరిష్కరించాలని కోరారు. ఇటీవల జరిగిన రెవిన్యూ సదస్సులలో మా నియోజకవర్గంలో నుండి అనేక దర ఖాస్తులు వచ్చాయని ఆమె వివరిం చారు. ముఖ్యంగా మా నియోజక వర్గంలో స్పెషల్ అధికారులు నియమించి రెవెన్యూ సమస్యలను వెంటనే పరిష్కారం అయ్యే విధంగా రైతులకు మేలు జరిగే విధంగా స్పెషల్ ఆఫీసర్లను నియమించి రీసర్వే చేపట్టాలని కోరారు. అలాగే దర్శి అద్దంకి రోడ్‌లోని సర్వే నెంబర్ 340/5లో ప్రభుత్వభూమి ఆక్రమించి కన్స్ట్రక్షన్స్ స్టార్ట్ చేశారని, దర్శి ఈస్ట్ గంగవరంలో 30సెంట్లలో కుంట భూమిని నకిలీ డాకుమెంట్స్ తయారు చేసి ఆక్రమించాలని ప్రయత్నాలు జరుగుతున్నాయి, దర్శి పొదిలి రోడ్‌లో వాగుని ఆక్రమించి కన్స్ట్రక్షన్స్ చేస్తున్నారు. గతంలో వైసీపీ జగనన్న కాలనీ పేరుతో దూరప్రాంతం కొండ లకు అనుకోని ఇచ్చారు, అవి నిరంపయోగంగా ఉన్నాయి. దర్శి టౌన్‌కి అనుకోని ప్రభుత్వ భూమి ఎక్కువగా ఉంది ఆ భూమిని సర్వే చేయించి చంద్రన్న కాలనీలు ఇవ్వగలిగితే ప్రజలకు చాలా ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. దీనిపై రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్, ఇతర మంత్రులు కూడా సానుకూలంగా స్పందించినట్లు ఆమె తెలిపారు.

నేరాల నియంత్రణకు డ్రోన్లతో నిఘా

డ్రోన్ కెమెరాను అందించిన కాసు వెంకటేశ్వరరెడ్డి - కాసును అభినందించిన ఎస్పీ దామోదర్

పొదిలి, మేజర్న్యూస్: సర్కిల్ పరిధిలో లా అర్డర్ కాపాడుట, నేరాలు, ట్రాఫిక్ నియంత్రణ, అసాంఘిక కార్యకలాపాలపై నిఘా, విపత్తు నిర్వహణ, ఇతర పోలీసింగ్ అవసరాలకు కొనకనమిట్ల మండలం, బచ్చలకూరపాడు గ్రామానికి చెందిన కాసు ఛారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, ఎన్నారై కాసు వెంకటేశ్వరరెడ్డి జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ ఏఆర్ దామోదర్‌కు అత్యాధునిక సాంకేతికత కూడిన ఒక డ్రోన్ కెమెరాను అందజేశారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకొని స్మార్ట్ పోలీసింగ్ విధానంతో ముందుకు సాగుతున్న జిల్లా పోలీస్ శాఖకు సామాజిక బాధ్యత, సేవా స్ఫూర్తితో కాసు వెంకటేశ్వరరెడ్డి తన స్వదేశానికి సేవ చేసే ఉద్దేశంతో పోలీస్ శాఖకు ఒక డ్రోన్‌ను అందివ్వడం అభినందనీయమని పోలీస్ శాఖ తరుపున కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఈ డ్రోన్స్ ద్వారా లా అండ్ ఆర్డర్, నేర నియంత్రణ, రద్దీగా ఉండే జంక్షన్లు పర్యవేక్షించడం ద్వారా ట్రాఫిక్ జామ్‌లు ఏర్పడకుండా ట్రాఫిక్ నిర్వహణకు, దొంగల్ని గుర్తించడం, పారిపోతున్న వారిని ఛేజ్ చేయడం, పలు బందోబస్తులు, బహిరంగ సభలు, జాతర లు, ఊరేగింపు సమయంలో జన సమూహాన్ని పర్యవేక్షించడం ద్వారా క్రౌడ్ మేనేజ్మెంట్ ద్వారా అవాంఛనీయ సంఘటనలు నిలువరించుట, ఈవ్‌టీజ్ చేయడం, ఒంటరిగా వెళ్లే మహిళలు కావచ్చు లేదా వ్యక్తులునైనా బెదిరించడం, చైన్ స్నాచింగ్, చోరీలు వంటి నేరాలకు పాల్పడే వారికి డ్రోన్లతో చెక్ పెట్టవచ్చన్నారు. హైవేలపై బైక్ రేసులు అరికట్టుట, డ్రగ్స్ విక్రయం, సేవించడం, మారు మూల ప్రాంతాల్లో నాటుసారా తయారీ, పేకాటస్థావరాలు, శివార్లలో ఓపెన్ డ్రింకింగ్ చేసి న్యూసెన్స్ క్రియేట్ చేయడం వంటి చట్టవ్యతిరేక, అసాంఘిక కార్యకలాపాలపై నిఘా ఉంచి వాటిని నియంత్రిం చడంలో చర్యలు తీసుకోవడం జరుగు తుందని తెలిపారు. డ్రోన్లతో కవర్ చేసిన విజువల్స్ సేవ్ చేస్తా యని తెలిపారు. కొన్ని సందర్భా లలో పోలీసులు భౌతికంగా వెళ్ల లేని ప్రదేశాలకు డ్రోన్లను పంపి అక్కడి పరిస్థితులను సమీక్షిం చుకునే వీలుంటుందన్నారు. ప్రస్తుతం 12 డ్రోన్లు ఎగుర వేస్తున్నామని, త్వరలోనే జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో డ్రోన్లు ఎగురవేసేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. కార్యక్రమంలో దర్శి డిఎస్పీ లక్ష్మీనారాయణ, పొదిలి సిఐ టి.వెంకటేశ్వర్లు, కొనకనమిట్ల ఎస్సై రాజ్ కుమార్, తర్లుపాడు ఎస్సై బ్రహ్మనాయుడు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

మాదిరెడ్డి పాలెం సొసైటీ అధ్యక్షుడి రేసులో యర్రంరెడ్డి?

పొదిలి, మేజర్న్యూస్: మాదిరెడ్డిపాలెం సొసైటీ అధ్యక్షుడు రేసులో మాజీ ఎంపీపీ, టిడిపి సీనియర్ నాయకులు యర్రంరెడ్డి వెంకటేశ్వరరెడ్డి పోటీలో ఉన్నట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. తెలుగుదేశం పార్టీ స్థాపించిన నాటినుండి మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు వీరాభిమానిగా తన ప్రస్థానాన్ని మొదలు పెట్టిన యర్రంరెడ్డి వెంకటేశ్వరరెడ్డి మాజి ఎంపీ స్వర్గీయ కాటూరి నారాయణ స్వామికి ముఖ్య అనుచరుడిగా గుర్తింపు పొందారు.అప్పటి దర్శి ఎమ్మెల్యే కీర్తిశేషులు నారపుశెట్టి శ్రీరాములు హయాంలో ఆ తరువాత దర్శి మాజీ ఎమ్మెల్యే నారపుశెట్టి పాపారావు హయాంలో ఆ తరువాత పొదిలి, మార్కాపురం నియోజకవర్గంలో విలీనమైన తరువాత ఇప్పుడు మార్కాపురం శాసన సభ్యులు కందుల నారాయణరెడ్డి సారధ్యంలో తెలుగుదేశం పార్టీకి వీర విధేయుడు గా ఉంటున్నారు. దర్శి నియోజకవర్గంలో మూడు సార్లు పొదిలి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడిగా, మార్కాపురం నియోజకవర్గ పొదిలి మండలానికి ఒకసారి మండల అధ్యక్షుడిగా ప్రకాశం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యదర్శిగా రెండు సార్లు విజయవంతంగా పదవీ భాద్యతలు నిర్వహించిన ఆపరచాణక్యుడు, రాజకీయాలలో తనకంటూ ఒక ప్రత్యేక బ్రాండ్‌ను సొంతం చేసుకున్న మృధు స్వభావి, స్నేహశీలి, అజాత శత్రువు అయిన యర్రంరెడ్డి వెంకటేశ్వరరెడ్డికి మాదిరెడ్డిపాలెం సొసైటీ ఛైర్మెన్ పదవీ వరించే అవకాశాలు మెండుగా వున్నాయి. ఆ పదవి వెంకటేశ్వరరెడ్డికే దక్కుతుందని పొదిలి మండల తెలుగుదేశం పార్టీ శ్రేణులు, శ్రేయోభిలాషులు, అభిమానులు ఎదురు చూస్తున్నారు.

తాతపూడి గ్రేస్‌ను పరామర్శించి దద్దాల రూ.20వేలు ఆర్థిక సహాయం

వెలిగండ్ల, మేజర్న్యూస్: మండలంలోని రామగోపాలపురం ఎస్సీ కాలనీకి చెందిన తాతపూడి ఏలియా కుమార్తె తాతపూడి గ్రేస్ రాత్రి తండ్రితో కలిసి వెలిగండ్ల నుండి కనిగిరి వస్తున్నా సమయంలో ప్రమాదపు సాత్తు బైక్ మీద నుండి జారిపడి బలమైన గాయాలు అవ్వటంతో ఒంగోలు సంఘమిత్ర హాస్పిటల్‌లో అడ్మిట్ అయ్యారు. ఈ విషయం తెలుసుకున్న కనిగిరి వైసీపీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ హాస్పిటల్‌కి వెళ్లి ఐసియలో ఉన్నా గ్రేస్ ను పరామర్శించి డాక్టర్‌లను అడిగి ప్రస్తుతం తన ఆరోగ్య పరిస్థితి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం వైద్య ఖర్చులు నిమిత్తం రూ.20వేలు ఆర్థిక సహాయం చేసి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కుప్పనబోయిన వెంకటరామయ్య, వెంకటయ్య, వెంకటరెడ్డి, రాగిపిండి కృష్ణారెడ్డి, గురవయ్య, మూలే రాజశేఖర్ రెడ్డి, నవీన్, విక్రమ్, ప్రభుదాసు, నాగిరెడ్డిపల్లి సర్పంచ్ సైకం స్వర్ణ ఏడుకొండలు రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సనాతన వాదంపై సమరం సాగించడమే సావిత్రిబాయికి అందించే నివాళి

- ఐద్వా జిల్లా కార్యదర్శి కంకణాల రమాదేవి

ఒంగోలు, మేజర్న్యూస్: సనాతన సాంప్రదాయాలపై సమరం సాగించడమే సావిత్రి బాయి పూలే కి అర్పించే ఘనమైన నివాళి అని ఐద్వా జిల్లా కార్యదర్శి కంకణాల రమాదేవి అన్నారు. స్థానిక సత్యనారాయణ పురంలో చదువుల తల్లి సావిత్రిబాపూలే 194వ జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఐద్వా నాయకురాలు కె.రాజేశ్వరి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా రమాదేవి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఐద్వా ఒంగోలు నగర కార్యదర్శి జి. ఆదిలక్ష్మి, ఐద్వా నాయకురాళ్ళు జి. కళ్యాణి, ఎస్. ఇంద్రజ్యోతి, పి. లక్ష్మి, కె.పద్మ, బి. ఉష, కే శ్రీలత, ఏ. సత్యవతి, కె. సీతమ్మ, యన్. కుసుమ, యస్.కె. నాగూర్, జి. గురువర్ధిని, డి. పద్మ, పాల్గొన్నారు.

సావిత్రీ బాయి పూలేకు ఘన నివాళి

భట్టిప్రోలు,మేజర్ న్యూస్: మహిళ ఉపాధ్యాయులుగా సామాజిక కార్యకర్తగా సావిత్రిబాయి పూలే చిరస్మరణీయురాలని భట్టిప్రోలు మండల పరిషత్ అధ్యక్షురాలు దావూరి వెంకట లలితామల్లేశ్వరరావు,జిల్లా పరిషత్ సభ్యురాలు తిరువీధుల ఉదయ భాస్కరిబా లాజీలు పేర్కొన్నారు. శుక్రవారం మండల విద్యా వనరుల కేంద్రంలో విద్యాశాఖ అధికారి నీలం దేవరాజు అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పలువురు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అతిథులుగా హాజరైన వారు మాట్లాడుతూ మహిళాభ్యున్నతికి మహిళా విద్య కొరకు ఎంతగానో కృషి చేసిన మహనీయురాలు సావిత్రి బాయి పూలే అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ అధికారి దేవరాజ్ తో పాటు ఎంపీడీవో ఎస్ వెంకటర మణ,విద్యా వనరుల కేంద్రం సిబ్బంది,ఆర్పీలు పాల్గొన్నారు.

సావిత్రిబాయి పూలే 194 వ జయంతి

బాపట్ల టౌన్, మేజర్న్యూస్: సావిత్రి బాయి పూలే 194 వ జయంతి సందర్భంగా విజయలక్ష్మి పురం లోని రామ కృష్ణ సేవా సమితి లో శుక్రవారం బండ్రెడ్డి రజని పిల్లల కు అల్పాహారం అందించటం జరిగింది. అలాగే పిల్లలకి బాగా చదువుకుని మంచి స్థాయిలో ఉండి సేవా దృక్పథం అలవర్చుకోవాలని చెప్పారు.సావిత్రి బాయి పూలే ఆడ పిల్లల చదువు కోసం ఎంతో కృషి చేశారని వివరించారు.

దేవస్థానం అభివృద్ధికి శ్రమించిన సాంబశివరావు అభినందనీయులు

నగరం, మేజర్న్యూస్ : మండల కేంద్రమైన నగరం-గిరిపురంలోని శ్రీ లక్ష్మీ పద్మావతి సమేత వెంకటేశ్వరస్వామి దేవస్థానం ఏర్పాటుకు విశేష సేవలందించిన తూనుగుంట్ల సాంబశివరావు ఐదవ వర్ధంతిని పురస్కరించుకుని ఆలయ కమిటీ సభ్యులు ఆయనకు నివాళులర్పించారు. శుక్రవారం దేవస్థానంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో దేవస్థానం కార్యదర్శి యల్లాప్రగడ సీతాపతి మాట్లాడుతూ మారుమూల ప్రాంతంలో చక్కని వాతావరణంలో సాంబశివరావు ఆలయాన్ని నిర్మించి దినదినాభివృద్ధికి ఎంతో శ్రమించారని కొనియాడారు. తొలుత సాంబశివరావు విగ్రహానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు ఇంకొల్లు వీరబాబు, జొన్నా శివసాంబయ్య, మట్ట శ్రీనివాసరావు, మరకా సాయినాగరాజు, ఎం. చంద్రం, ఊర సుబ్బారావు, హరిప్రసాద్, పేర్ల నాగేశ్వరరావు, స్థానిక ఆర్యవైశ్య సంఘ అధ్యక్షుడు కృష్ణారావు, వాసవీ క్లబ్ అధ్యక్షుడు నవీన్ తదితరులు పాల్గొన్నారు.

వాహన చోదకులను తనిఖీ చేసిన బాపట్ల రూరల్ సీఐ శ్రీనివాసరావు

బాపట్ల రూరల్, మేజర్ న్యూస్: బాపట్ల జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు బాపట్ల ఇంజనీరింగ్ కాలేజీ వద్ద శుక్రవారం వాహనదారుల వాహన పత్రాలను తనిఖీ చేశారు బాపట్ల రూరల్ సీఐ కే శ్రీనివాసరావు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనాలను నడిపేటప్పుడు వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి అన్నారు. వాహనాలకు సరైన ధ్రువపత్రాలు లేకుంటే కఠిన చర్యలు తీసుకోబడతాయని తెలిపారు.

జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించాలి

రేపల్లె, మేజర్న్యూస్: భారతదేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు సంఘసంస్కర్త కవయిత్రి చదువుల తల్లి సావిత్రిబాయి పూలే 194వ జయంతి సందర్భంగా శుక్రవారం ఉదయం జైభీమ్ రావ్ భారత్ పార్టీ నాయకులు బాపట్ల జిల్లా రేపల్లె డివిజన్ కేంద్రంలోని బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం వద్ద సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా దోవా రమేష్ రాంజీ మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే జన్మదినమైన జనవరి మూడును కేంద్ర ప్రభుత్వం జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవం గా ప్రకటించాలని డిమాండ్ చేశారు. రేపల్లె మున్సిపల్ కౌన్సిల్ పూలే విగ్రహ ఏర్పాటుకు స్థలం కేటాయింపుపై కమిటీని వేస్తామని తీర్మానం చేసి సంవత్సన్నర కాలం పూర్తవుతున్నప్పటికీ గత ప్రభుత్వంలో గానీ నేటి ప్రభుత్వంలో గానీ పాలక పార్టీల ప్రతినిధులు మున్సిపల్ తీర్మానం లేకుండా వారి యొక్క రాజకీయ ప్రయోజనాల కోసం అనేక విగ్రహాలు ఏర్పాటు చేశారని కానీ నేటివరకూ సామాజిక ఉద్యమకారుడు పూలే విగ్రహ ఏర్పాటుపై అడుగులు ముందుకు వేయకపోవడం శోచనీయమన్నారు.ప్రజా ప్రతినిధులు మున్సిపల్ అధికారులు సత్వరమే పూలే విగ్రహ ఏర్పాటుకు స్థలాన్ని కేటాయించాలని లేకుంటే రేపల్లె ప్రాంతంలో బహుజన ప్రజానీకాన్ని మేధావులను సంఘటితం చేసి జై భీమ్ రావు భారత్ పార్టీ ఆధ్వర్యంలో ఆమరణ నిరాహార దీక్షలకు కూడా వెనుకాడబోమని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జైభీమ్ రావ్ భారత్ పార్టీ రేపల్లె మండల కన్వీనర్ కర్రా బాబురావు జిల్లా కమిటీ సభ్యులు నెరుసు వెంకటరావు నాయుడు నియోజకవర్గ కార్యదర్శి పంతగాని నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

పెనుమూడి ఎస్టిలకు రెడ్ క్రాస్ సాయం

రేపల్లే మేజర్ న్యూస్: బాధితులను ఆదుకోవడంలో రెడ్ క్రాస్ సంస్థ ముందుంటుందని మండల తహశీల్దార్ రెడ్ క్రాస్ అధ్యక్షులు మోర్ల శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని పెనుమూడి పంచాయతీల గల పెనుమూడి రావి అనంతవరం లో గల ఎస్టీ కాలనీలో 57 కుటుంబాలకు ఇండియన్ రెక్టర్ సొసైటీ రాష్ట్ర శాఖ అందించిన వస్తు సామాగ్రి వంట పాత్ర సెట్ తార్పాలెం సీటు షీట్ కార్ పాలిన్ టార్పాలిన్ కార్ పాలెం షీట్లు మరియు కంబళ్ళు విదేశాల నుంచి వచ్చిన సామాగ్రిని అందచేశారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ విపత్తుల సమయంలో ఆపద సమయంలో ఇప్పుడు కూడా ఎల్లప్పుడు రెడ్ క్రాస్ ముందంజలో ఉంటుందని అన్నారు. రెడ్ క్రాస్ చైర్మన్ ప్రముఖ పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ వసంతం వీరరాఘవయ్య మాట్లాడుతూ గ్రామస్తుల సహకారంతో రానున్న కాలంలో మరెన్నో సేవా కార్యక్రమాలు చేస్తామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దారం విజయ్,రెడ్ క్రాస్ సొసైటీ కమిటీ సభ్యులు గుర్రం మురహరి, కమిటీ మెంబర్ సయ్యద్ కరిముల్లా, రవి రామస్వామి, కొమరగిరి నాగేశ్వరావు, తదితరులు పాల్గొన్నారు.

ఐక్యవేదిక ఆధ్వర్యంలోసావిత్రిబాయి పూలే జయంతి

అద్దంకి మేజర్ న్యూస్ ఐక్యవేదిక ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే 194వ జయంతోత్సవం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఏపీ ఎస్సీ ఎస్టీ బీసీ అండ్ మైనారిటీస్ ఐక్యవేదిక ఆధ్వర్యంలో సింగరకొండ లోని గురుకుల పాఠశాలలో ఈ వేడుకలు జరిగాయి. కార్యక్రమంలో ముందుగా సావిత్రిబాయి పూలే చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతరం గురువారం నిర్వహించిన వ్యాసరచన పోటీలలో తెలుగు, ఇంగ్లిష్ మధ్యమాలలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలలో నిలిచిన 6 విద్యార్థినిలకు నగదు బహుమతులు మెరిట్ సర్టిఫికెట్ మేమెంటోస్ అలాగే పార్టిసిపేట్ చేసిన 100 మందికి సర్టిఫికెట్స్ అందించారు. అలాగే 26 మంది మహిళా ఉపాధ్యాయురాళ్లను శాలువా మేమెంటోస్ తో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా విద్యార్థినిలు ప్రదర్శించిన నృత్యాలు, పాటలు, సావిత్రిబాయి వేషధారణ లు అతిథులను అద్భుతంగా ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా వక్తలు సావిత్రిబాయిపూలే జీవితంలో జరిగిన సంఘనలు సాధించిన విజయాలు, చేసిన సేవలు గురించి విద్యార్థినిలకు వివరించి ఆమెను ఆదర్శంగా తీసుకొని ఎదగాలని సూచించారు. కార్యక్రమం నకు ప్రిన్సిపాల్ గాయ త్రీదేవి అధ్యక్షత వహించగా ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు జ్యోతి రమేష్ బాబు, విశ్రాంత ఆర్జెడి దేవపాలన, విశ్రాంత ప్రధానోపాధ్యాయులు చెన్నుపాటి రామాంజనే యులు, సిపిఎం నాయకులు సాహిత్యవిశ్లేషకులు అన్నంనేని వెంకటరావు, విశ్రాంత ఉపాధ్యాయులు చారిత్రక పరిశోధకులు విద్వాన్ జ్యోతి చంద్రమౌళి, ఐక్యవేదిక ట్రెజరర్ చెన్నుపల్లి నాగేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి జ్యోతి శ్రీమన్నారాయణ మూర్తి గురుకుల ఉపాధయానిలు విద్యార్థినిలు పాల్గొన్నారు.

మహిళల విద్యాభివృద్ధికి ఎనలేకి కృషి చేసిన సావిత్రిబాయి పూలే

నగరం, మేజర్ న్యూస్ : సమాజంలో అనేక మంది నుంచి ఎన్నో దూషణలు, ఛీత్కారాలు ఎదురైనా జ్యోతిరావుపూలే, సావిత్రిబాయి పూలే దంపతులు మహిళలకు విద్య నందించేందుకు ఎన్నో పాఠశాలలు స్థాపించారని మండల పరిధిలోని పెద్దవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బదరీనారాయణ అన్నారు. శుక్రవారం సంఘ సంస్కర్త ఉద్యమశీలి లక్ష్మీబాయి పూలే జన్మదినాన్ని జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమానికి బదరీనారాయణ అధ్యక్షత వహించి మాట్లాడారు. అనంతరం పాఠశాల మహిళా ఉపాధ్యాయులు జె. రాజ్యలక్ష్మి, ఆర్. అనురాధలను సత్కరించారు. తొలుత సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలువేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు నెహ్రూ, రాఘవయ్య, సుదర్శన్, రమేష్, భాస్కరరావు, లక్ష్మణరావు, విద్యార్థులు పాల్గొన్నారు.

అక్రమ ఇసుక ట్రాక్టరు పట్టివేత

వేటపాలెం, మేజర్న్యూస్: మండలంలోని పందిళ్ళపల్లి గ్రామం నుండి అక్రమంగా ఇసుక తరలిస్తున్న ఒక ట్రాక్టను వేటపాలెం ఎస్సై వెంకటేశ్వర్లు శుక్రవారం ఉదయం పట్టుకున్నారు. ఇసుక లోడ్‌తో సహా ట్రాక్టను వేటపాలెం పోలీస్ స్టేషన్‌కి తరలించి డ్రైవను అరెస్టు చేసి కేసు నమోదు చేసినట్లు ఆయన చెప్పారు. ఇసుక అక్రమ తవ్వకాలు, రవాణా చట్టరీత్యా నేరమని, మండలంలో ఎవరూ కూడా ఇవి చేయరాదన్నారు. పోలీసు శాఖ నిరంతరం నిఘా పెట్టి దాడులు చేస్తుందన్నారు.

మహిళా సాధికారతకు పునాది సావిత్రిబాయి పూలే

కర్లపాలెం, మేజర్న్యూస్: భారతదేశ ప్రముఖ సంఘ సంస్కర్తల్లో సావిత్రి బాయి పూలే ఒకరిని కర్లపాలెం ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఇనకొల్లు పోలీసురావుఅన్నారు. కర్లపాలెం ప్రాథమిక పాఠశాలలో సావిత్రి బాయి పూలే జయంతి వేడుకలను పాఠశాల మహిళా ఉపాధ్యాయులు ఏర్పాటు చేయగా తొలత ఆమె చిత్రపటానికి పూలమాలవేసి మహిళా ఉపాధ్యాయులు ఆమెను స్మరించారు. ఈ కార్యక్రమంలో మహిళా ఉపాధ్యాయులు మొవ్వ వీర జ్యోతి, మున్నంగి ఇందుమతి, డేగల లీలా ప్రసన్న, ఎస్ఎంసి చైర్ పర్సన్ వల్లూరి లక్ష్మీ ప్రియ తదితరులు పాల్గొన్నారు.

సావిత్రిభాయి పూలే జీవితం ఆదర్శం

సి.ఎస్.పురం, మేజర్న్యూస్: భారతదేశ తొలిమహిళ ఉపాధ్యాయురాలు, సంఘ సంస్కర్త మేధావురాలు సావిత్రిభాయిపూలే జయంతి సందర్భంగా శుక్రవారం స్థానిక కస్తూర్భాగాంధీ విద్యాలయంలో మహిళా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ షేక్ రేష్మా, సిబ్బంది సావిత్రిభాయిపూలే చిత్రపటా నికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ దేశంలో మూఢనమ్మకాలకు వ్యతిరేకంగా పోరాడి మహిళలకు విద్యను అందించాలని పాఠశాలలు స్థాపించి దేశతొలిమహిళా ఉపాధ్యాయురాలుగా సావిత్రిభాయిపూలే జీవితం ఆదర్శంగా తీసుకుని విద్యార్థినులు అన్నిరంగాల్లో రాణించి దేశాభివృద్ధికి కృషిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కెజిబివి సిబ్బంది, విద్యార్థినులు ఉన్నారు.

వెంకయ్య ఆశ్రమంలో వృద్ధులకు అన్నదానం

మార్టూరు, మేజర్న్యూస్: రోటరీ క్లబ్ ఆఫ్ మార్టూరు వారి ఆధ్వ ర్యంలో స్థానిక వెంక య్య స్వామి ఆశ్రమ మునందు శ్రీలక్ష్మీ తిరుప తమ్మ గ్రానైట్ ప్రొప్రయి టర్ కనకంచి రాఘవ య్య కుటుంబ సభ్యులు ఆశ్రమంలోని వృద్ధులకు అన్నదానం, స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో దాతలు, క్లబ్ కార్యదర్శి యం.సాంబశివరావు, ఆశ్రమం నిర్వహకులు రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

క్యాలెండర్ డైరీ ఆవిష్కరించిన డిఎంహెచ్ఓ విజయమ్మ

బాపట్ల, మేజర్న్యూస్: బాపట్ల జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయం లో జిల్లా ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్ విజయమ్మ కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు ఆంధ్రప్రదేశ్ ఎన్ హెచ్ ఎం జేఏసీ కన్వినర్ సిహెచ్. ప్రభాకర్ రెడ్డి, బాపట్ల జిల్లా ప్రెసిడెంట్ నాగార్జున రెడ్డి. అనంతరం నూతన డైరీ, క్యాలెండరు ను ఆవిష్కరించారు వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ ఎస్ విజయమ్మ. ఈ సమావేశం లో ఎన్ హెచ్ ఎం జిల్లా ప్రధాన కార్యదర్శి డా.ప్రదీప్ కుమార్, ఎన్ హెచ్ ఎం జెఏసి జిల్లా ఉపాధ్యక్షులు ప్రేమ పావని, ప్రమోద్ కుమార్, రాష్ట్ర నాయకులు ప్రేమ్ కుమార్, జిల్లా కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

ఘనంగా ఎస్ఎస్ఎన్‌లో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు

ఒంగోలు, మేజర్న్యూస్: జాతీయ సేవా పథకంలో భాగంగా స్థానిక మంగమూరు రోడ్డులోని ఎస్ఎస్ఎన్ డిగ్రీ కళాశాలలొ సావిత్రి బాయి పూలే జయంతి వేడుకలను కళాశాల డైరెక్టర్ ప్రిన్సిపాల్ వై.సత్యనారాయణ రెడ్డి తెలిపారు.అనంతరం ఆమె చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో ఎన్ఎస్-ఎస్ ప్రోగ్రాం అధికారులు రాజేంద్రబాబు, రవితేజ, నిరోషా, అధ్యాపకులు, అనోక్, వైస్ ప్రిన్సిపాల్ రాజశేఖర్‌రెడ్డి, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

కదిరి బాబురావు కళాశాల విద్యార్థులు వ్యవసాయ గిడ్డంగుల సందర్శన

సి.ఎస్.పురం, మేజర్న్యూస్: మండలంలోని కదిరిబాబురావు వ్యవసాయ కళాశాలలో మూడవ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు తమ విద్యాభ్యాసనలో భాగంగా శుక్రవారం నెల్లూరు జిల్లా వరికుంటపాడు గ్రామంలో పువ్వాడి రాధాకృష్ణ కోల్డ్ స్టోరేజ్ అదేవిధంగా వింజమూరులోని పప్పుధాన్యాల మిల్లును సందర్శించారు. ఈసందర్భంగా శీతలీకరణ గిడ్డంగిలోని వ్యవస్థలు స్టోరేజ్ విధానం గిడ్డంగి గోడల నిర్మాణం తదితర అంశాలను అదేవిధంగా దాల్ మిల్లులో ప్రాసెసింగ్ కన్వేయర్ సిస్టం ఆటోమేటిక్ గ్రేడింగ్ యూనిట్ గురించి అసిస్టెంట్ ప్రొఫెసర్లు శ్రీకాంత్,ఝాన్సీ విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఆయా మిల్లుల యాజమాన్యం, విద్యార్థులు పాల్గొన్నారు.

పూలే జయంతి వేడుకలు

కొండేపి, మేజర్న్యూస్: స్థానిక డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో సావిత్రీ బాయి పూలే 194వ జయంతి ఉత్సవాలు శుక్రవారం పూలే అంబేద్కర్ రైట్స్ అధ్వర్యములో నిర్వహించారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మద్దిరాల మాధవరావు మాట్లాడుతూ అణగారిన బాలికల విద్య కోసం యాభై సంవత్సరాలు పోరాడిన ప్రపంచములో అరుదైన జంట అన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ అరుణని సన్మానించారు. ఈ కార్యక్రమంలో బ్రహ్మయ్య, రాష్ట్ర గిరిజన సంఘ నాయకులు, అంబేద్కర్ రైట్స్ ధాన్యాసి మాల్యాద్రి, బడుగు నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

ముప్పాళ్లపాడులో రెవెన్యూ సదస్సు

హనుమంతునిపాడు, మేజర్న్యూస్: మండల పరిధిలోని ముప్పాళ్లపాడు గ్రామంలో శుక్రవారం తహశీల్దార్ దిలీప్ కుమార్ అధ్యక్షతన రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ రెవెన్యూ సమస్యల పరిష్కారం కోసమే ఈ సదస్సు నిర్వహించడం జరుగుతుందని, ఈ అవకాశాన్ని గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఆన్లైన్ కొరకు11, జాయింట్ ఎంపిఎం విభజన కొరకు 8, వేరే వారు ఆన్లైన్ చేసుకొనుట తొలగించుట గురించి 3, స్మశానం కొరకు 1,22 ఏ నుంచి తొలగించుటకు 3, కొరిలేషన్ పొరపాటు1 మొత్తం 27 అర్జీలు వచ్చాయని వచ్చిన అర్జీలను వీలైనంత త్వరగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సానికొమ్ము తిరుపతి రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ రసీదు తీసుకో వాలి అర్జీకి పరిష్కారం ఉంటుందని ప్రతి రైతు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని అన్నారు భూ సమస్యలు గత పాలకులు ఎన్నో అక్రమాలు చేసి రైతులను ఇబ్బందులు పెట్టిన సంగతి అందరికీ తెలిసిందే మరోసారి అదే తప్పులు చేయకుండా కఠినమైన నిర్ణయంతో రెవిన్యూ సదస్సులు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ దిరిశనం హనుమరెడ్డి కోటపాటి శేషయ్య, గ్రామ కమిటీ అధ్యక్షుడు దిరిశనం వెంకటేశ్వరరెడ్డి, దేవి రెడ్డి రాజారామి రెడ్డి, గాయం రామిరెడ్డి, చీకటి వెంకటసుబ్బయ్య, కూడలి అరుణా దశరథ, కూరాకు బాల నారాయణ యాదవ్, పెనుమాల బాలయ్య, గురు స్వామి మండల సర్వేర్ కాకర్ల రమణయ్య, గ్రామ రెవిన్యూ అధికారి బెంజిమెన్ గ్రామ సర్వే అధికారి శ్రీనివాసరెడ్డి, దేవాదాయ శాఖ ఈఓ శంకర్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

రెవెన్యూ సదస్సులను వినియోగించుకోవాలి

మద్దిపాడు, మేజర్న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన రెవిన్యూ సదస్సులను వినియోగించుకొని రైతులు తమ భూ సమస్యలను పరిష్కరించుకోవాలని మండల స్పెషల్ ఆఫీసర్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఎస్.వరకుమార్ అన్నారు. శుక్రవారం ఏడుగుండ్లపాడు, వెంకట్రాజుపాలెం గ్రామాల్లో నిర్వహించిన రెవిన్యూ సదస్సులకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ రెవెన్యూ సదస్సులో వెంటనే పరిష్కరించే సమస్యలను పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. సాంకేతిక సమస్యలు ఉన్న ఫైళ్ల విషయంలో తహసిల్దార్ ఉన్నతాధికారుల సూచనల మేరకు పరిష్కరిస్తారని తెలిపారు. మండలంలో గత నెల రోజులుగా నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులు ఏడుగుండ్లపాడు, వెంకటరాజుపాలెం గ్రామాలలో నిర్వహించడంతో రెవెన్యూ సదస్సులో కార్యక్రమం పూర్తయింది. గత సంవత్సరం డిసెంబర్ 6వ తేదీ నుండి 2025 జనవరి మూడవ తేదీ వరకు రెవిన్యూ సదస్సులు జరుగగా వాటిలో చాలావరకు రీ సర్వే, మ్యుటేషన్, దేవాదాయశాఖకు చెందిన భూములు పరిష్కారం కొరకు, పొలం ఆన్లైన్ చేయమనీ అర్జీలు వచ్చాయి. కార్యక్రమంలో ఆయన వెంట తహసిల్దార్ సుజన్ కుమార్, డిప్యూటీ తహసిల్దార్ అజయ్ కుమార్ రెడ్డి, టిడిపి మండల అధ్యక్షులు జయంత్ బాబు, గ్రామ సర్పంచ్ శిల్ప సౌందర్య, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

మాజీ సైనికుల సమ్మేళనం జయప్రదం చేయండి: తాండ్ర

బాపట్ల మేజర్ న్యూస్: రాష్ట్ర స్థాయి కమిటీ ఏర్పాటు కోసం జనవరి 5 న మంగళగిరి లో జరగబోవు మాజీ సైనికుల సమ్మేళనాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు బాపట్ల జిల్లా మాజీ సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు. బాపట్ల మాజీ సైనికుల సంక్షేమ కార్యాలయం వద్ద జరిగిన సమావేశంలో తాండ్ర మాట్లాడుతూ రాష్ట్ర చరిత్రలో ఇప్పటి వరకు ఏ ప్రభుత్వాలు చేయని చేయలేనీ మాజీ సైనికుల కార్పొరేషన్ ఏర్పాటుకు అంగీకారం తెలిపి కాబినెట్ ఆమోదం తెలిపిన సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి లోకేష్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియ జేసి తదుపరి అడహక్ కమిటీ, బైలా ఆమోదం కోసం జవవరి 5న మంగళగిరి లో మాజీ సైనికులు ఏర్పాటు చేస్తున్న మెగా సమ్మేళనాన్ని జయప్రదం చేయాలని కోరారు. ఆంధ్రప్రదేశ్ లో ఎన్నిక ద్వారా మాజీ సైనికులకు స్టేట్ కమిటీ ఏర్పడలేదని, అటువంటి మహత్తర కార్యక్రమానికి ఇప్పుడు 26 జిల్లాల లో గల మెజారిటీ మాజీ సైనిక సంక్షేమ సంఘాల ప్రతినిధులు, మాజీ సైనికులు నడుం బిగించారు అని తాండ్ర సాంబశివరావు తెలియ జేశారు. పటిష్టమైన స్టేట్ కమిటీ ఏర్పాటు కోసం గతంలో విశాఖపట్టణం, కడప లలో రాష్ట్ర స్థాయి సమావేశాలు ఏర్పాటు చేసుకొని, స్వయం ప్రకటిత రాష్ట్ర నాయకుల వలన మాజీ సైనికులకు ఆశించినంత ఉపయోగము, సంక్షేమము జరగట్లేదు కనుక,అందరం కలిసి ఎన్నిక ద్వారా ఒక సమర్థవంతమైన రాష్ట్ర కమిటీని ఎన్నుకోవాలని నిర్ణయించి, అందులో భాగంగా జనవరి 5న మంగళగిరి(ఏ పి ఎస్ పి బెటాలియన్ కన్వెన్షన్ హాల్)లో ముందస్తు గా అడహక్ కమిటీ ఏర్పాటు తమ మద్దతు తెలపాలి అన్నారు.

సావిత్రిభాయి పూలే మహిళలకు ఆదర్శం

గిద్దలూరు, మేజర్న్యూస్: మండల కేంద్రమైన బాలుర ఉన్నత పాఠశాల నందు సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా ప్రథమ స్వాతంత్ర్య సమరయోధులు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి ఫౌండేషన్ తరపున ముగ్గురు మహిళా ప్రధానోపాధ్యాయులకు ఘనంగా సత్కరించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఎంఈఓ కావడి వెంకటేశ్వర్లు జింక వెంకటేశ్వర్లు, బియస్ నారాయణరెడ్డి ఆమె చేసిన సేవలను కొనియాడారు. సన్మాన గ్రహీతలు కొండా లక్ష్మీదేవి ములపాడు గంజి వీరభద్రయ్య హైస్కూల్, బారెడ్డి అనురాధ, గిద్దలూరు బాలురు హైస్కూల్ నాగ దాసరి మంజూరేఖ, కేఎస్‌పల్లి హైస్కూల్, ఉపాధ్యాయులు టీకేఎస్ ప్రసాదు టీవీ నారాయణ, రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయులు మొర్రి పిచ్చయ్య, జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులు రంగనాయకులు, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

భూ సమస్యలు పరిష్కారం కోసం రెవెన్యూ సదస్సులు

జరుగుమల్లి, మేజర్న్యూస్: గ్రామాల్లో భూ సమస్యలు పరిష్కారం కోసమే ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రెవిన్యూ సదస్సులు నిర్వహించినట్లు మండల తాసిల్దార్ బి.జనార్ధన్ పేర్కొన్నారు. శుక్రవారం పాలేటిపాడు పంచాయతీ పరిధిలో పీఎంవీ ఖండికలో రెవెన్యూ సదస్సులు నిర్వహించారు. ఈ సదస్సులో 29 అర్జీలు వచ్చినట్టు ఆయన తెలిపారు. వచ్చిన అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి వీలైనంత త్వరలో సమస్యను పరిష్కారం చేపడతామని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. ఈ సదస్సుకు ప్రత్యేక అధికారి భాస్కర్, మండల సర్వేయర్ వై.బాబురావు, మాల్యాద్రి పాల్గొన్నారు.

అప్పుల బాధతో వ్యక్తి ఆత్మహత్య

ముండ్లమూరు, మేజర్న్యూస్: అప్పుల బాధతో వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన జమ్మలమడక గ్రామంలో చోటు చేసుకుంది. ఆ గ్రామానికి చెందిన సుంకర రామిరెడ్డి (50) ఆత్మ హత్య చేసికున్నాడు. 2021లో వైకాపా మద్దతుతో సర్పంచ్‌గా పోటీ చేసి ఓటమి పాలయ్యారు. మృతునికి సుమారు 30 లక్షలు రూపాయలు వరకు అప్పులు చేశాడని బంధువులు తెలిపారు. తాను కట్టించిన సచివాలయంలోనే ఉరి వేసుకొని ఆత్మ హత్య చేసుకున్నాడు. సంఘటన స్థలాన్ని ముండ్లమూరు ఎస్ఐ వై.నాగరాజు పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

సావిత్రి బాయిపూలే జయంతి వేడుకలు

ముండ్లమూరు, మేజర్న్యూస్: మహిళలు అభ్యుదయం కోసం అహర్నిశలు శ్రమించి వారి విద్యా అభివృద్ధి కోసం కృషి చేసిన భారత దేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు క్రాంతి జ్యోతి సావిత్రి బాయ్ పూలే తహసీల్దార్ లక్ష్మి నారాయణ అన్నారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ మహిళలు కోసం ఆమె చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మానం నరసింహ రావు, పీడీ సిసి బ్యాంకు మాజీ డైరెక్టర్ కందిమాళ్ళ చంద్ర మౌళి, టిడిపి నాయకులు బత్తిన వెంకట రావు, కోయి శివ రామకృష్ణ, యేసు దాసు, నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సావిత్రిభాయి పూలే జయంతి వేడుకలు

సి.ఎస్.పురం, మేజర్న్యూస్: భారతదేశ తొలిమహిళా ఉపాధ్యాయురాలు సావిత్రి భాయి పూలే జయంతి వేడుకలను శుక్రవారం మండలంలోని ఉప్పలపాడు ప్రాథమికోన్నత పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సావిత్రి బాయి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం జిల్లా ఉత్తమ ఉపాధ్యాయురాలు అవార్డు గ్రహీత డి.పున్నమ్మను సిబ్బంది ఘనంగా సన్మానించారు. అనంతరం పలువురు మాట్లాడుతూ దేశంలో బాల్యవివాహాలు, మూఢనమ్మకాలు, అంటరానితనం మొదలగువాటికి వ్యతిరేకంగా పోరాడిన ధీరవనిత సావిత్రిభాయిపూలే అని ఆమెను ఆదర్శంగా తీసున్నారు. ఈ సందర్భంగా విద్యార్థినులు సావిత్రిభాయి పూలే వేషధారణ ఆకర్షణ గా నిలిచింది. కార్యక్రమంలో ప్రధా నోపాధ్యాయుడు ఖాజా రహంతుల్లా, ఉపాధ్యాయులు షేక్ నాయబ్ రసూల్, యల్.ఆంథోని, జె.యస్.ఆనందబాబు, యం.రామయ్య, గ్రామస్థులు పాల్గొన్నారు.